సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 4 మే 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 189
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
ప్రజ్ఞ
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ ఏకాదశి సా.6.03, పూర్వాభాద్ర రా.7.55, వ్యర్జం తె.4.51 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.7.14 వరకు

## 6, 8 తేదీల్లో ఏపీలో ప్రచారానికి ప్రధాని మోడీ



● చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లతో కలిసి ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం ● బీజేపీ ఎంపీలు పోటీ చేస్తున్న లోక్ సభ స్థానాల పరిధిలో ప్రధాని సభలు ● మోడీతో పాటు హాజరుకానున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

6లో

## అమేథీలో ప్రియాంక పోటీలో లేనట్టే

● రాయ్‌బరేలీ నుంచి రాహుల్ పోటీ ● ఇక అంతటా ర్యాపిడ్ ఫైర్ ప్రచారాలే..!

గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న అమేథీ, రాయ్‌బరేలీ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారన్న ఉత్కంఠకు కాంగ్రెస్ తెరదించింది. అమేథీ పోటీ నుంచి గాంధీలు దూరం జరగ్గా.. రాయ్‌బరేలీ నుంచి మాత్రం రాహుల్ సిద్ధమయ్యారు.



6లో

# భయపడొద్దు, పారిపోవద్దు

## రాహుల్ నామినేషన్‌పై మోడీ స్పందన



6లో

● అమేథీలో పోటీకి భయపడే రాయబరేలి వైపు పరుగులు ● అనారోగ్యం పేరుతో పోటీకి దూరంగా సోనియా ● రాజస్థాన్ నుంచి పెద్దల సభకు వచ్చిన అధినేత్రి ● కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ మాటల తూటాలు

రాయబరేలి నుంచి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. అమేథీలో పోటీకి బయపడే ఆయన రాయబరేలి వైపు పరిగెత్తుతున్నారని వ్యాఖ్యానించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



● వరుస లాభాలకు బ్రేక్ ● 732 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 191 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ ● 2.74 శాతం కోల్పోయిన ఎల్ అండ్ టీ షేరు విలువ

వివరాలు-5లో

## రాహుల్ గాంధీ పేరుందని పోటీ వద్దంటే ఎలా?

● ఒకే రకమైన పేర్లు ఉన్నంతమాత్రాన వారి పోటీ నిలువరించలేం సుప్రీంకోర్టు ● అభ్యర్థి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటూ కీలకమేనన్న కోర్టు

ఎన్నికల్లో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు ఒకే స్థానం నుంచి పోటీ చేయకుండా నిషేధం విధించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజకీయ నేతల పేర్లతో ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా పోటీ చేయకుండా తాము ఆపలేమని స్పష్టం చేసింది.




6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్ రెడ్డికి ఫోటోల పిచ్చి పరాకాష్టకు చేరింది



2లో

● డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా? ● పెన్షన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిప్పి అవస్థలు పెట్టారు ● సీఎస్ జవహర్ రెడ్డిని హెచ్చరిస్తున్నా వృద్ధుల క్షోభ మీకు తగలక మానదు ● పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

## నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించండి




ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్

అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణిస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహి ంచాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను, ఎస్పీలను భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ ఆదేశించారు.

వివరాలు-6లో

## చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ రద్దు

● రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించేవి ● రాష్ట్రానికి ఏ ఒక్క మంచి పని చేయని నేత చంద్రబాబు ● ఐదేండ్ల పాలనలో సంక్షేమానికి ఖర్చు రూ. 2.70 లక్షల కోట్లు ● పెదకూరపాడు ఎన్నికల బహిరంగ సభలో ఏపీ సీఎం జగన్



2లో

రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని ఏపీ సీఎం జగన్ అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రతి పేద కుటుంబానికి లబ్ది చేకూరిందని తెలిపారు.

## అంతా ఇంతే!




సీపీఎస్ రద్దు, మద్య నిషేధం ఏటా జాబ్ కేలండర్ ఏంటని జనం గుర్తుచేస్తున్నారు

## ప్రజల కష్టాల నుంచి వచ్చిందే కూటమి మ్యానిఫేస్టో

● మేలుకో ఆంధ్రుడా..ఎన్నాళ్లీ కుల,మతాలపేరుతో కుంపట్లు? ● యూనిఫైడ్ పోర్టల్, జాబ్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలు భర్తీచేస్తాం ● నంద్యాల యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 3132 కి.మీ.ల పాదయాత్రలో నేనుచూసిన ప్రజల కష్టాలను చంద్రబాబు నాయుడు, పవనన్న చెప్పాను, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి కన్నీళ్ల నుంచే కూటమి మ్యానిఫెస్టో తయారైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.



7లో

## తెలంగాణపై బిజేపిది సవతి తల్లి ప్రేమ

● రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు ● పాలమూరు రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి ● రంగారెడ్డి జిల్లాకు ఇచ్చిన ఐటీఐఆర్ కారిడార్ రద్దు ● ధర్మపురిలో కాంగ్రెస్ భారీ జనజాతర సభ ● తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు.



6లో

## గంజాయి మాఫియాపై ఉక్కుపాదం

● ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం ● జగన్ పచ్చి అబద్ధాల కోరు ● మద్యపానాన్ని నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్... ఆ మాట ఏమైంది..? ● ప్రకటనల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేయడంలో లేదు ● కైకలూరు వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించాలి. జగన్ మాత్రం వార్నింగ్ ఇస్తున్నట్లు చూపుడు వేలు చూపిస్తూ సిద్ధం..సిద్ధం అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా వేయించాడు.



# తమ్ముడు కేశినేని చిన్నిపై కేశినేని నాని సంచలన ఆరోపణలు



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి :విజయవాడ లోక్ సభ స్థానం వైసీపీ అభ్యర్థి కేశినేని నాని తన సోదరుడు, టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని (శివనాథ్)పై సంచలన ఆరోపణలు చేశారు. తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని, కానీ క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తి (కేశినేని చిన్ని)కి టీడీపీ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. అతడు విజయవాడ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నాడు కాబట్టే అతడి విషయాలు వెల్లడించాల్సి వస్తోందని కేశినేని నాని అన్నారు. అతడు చార్లెస్ శోభరాజ్ ను మించిన ఘనుడు అంటూ వ్యాఖ్యానించారు. కేశినేని చిన్ని, నేను పాతికేళ్ల కిందట విడిపోయాం. ఇప్పుడు అతను టీడీపీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు... అతడి చరిత్ర ఎలాంటిదో అందరికీ తెలియాలి. చాలాసార్లు అప్పుల పాలయ్యాను అని చెప్పి మోసం చేశాడు. పిల్లల స్కూలు ఫీజులు కట్టలేకపోతున్నాను, బాడుగ కట్టలేకపోతున్నాను అంటే ఆదుకున్నాను. ఓసారి నూజివీడులో భూ కబ్జాకు ప్రయత్నించాడు. దాంతో అతడ్ని నా ఆఫీసుకు రావొద్దని చెప్పాను. నా పేరు చెడగొట్టే పనులు చేయవద్దని మందలించాను. 2020 వరకు తనకేమీ ఆదాయం లేదని చిన్ని చెబుతున్నాడు... కానీ అతడి అఫిడవిట్ చూస్తే 2002 నుంచి ఇన్ కమ్ ట్యాక్స్ బకాయి ఉందని వెల్లడైంది. ప్రతి 6 నెలలకు ఓసారి ఇల్లు మార్చుతూ ఐటీ నోటీసులు తీసుకోవడంలేదు. అతడు చేసేవన్నీ చీటింగ్ లే. చిన్ని పెట్టిన కంపెనీలన్నీ సూట్ కేసు కంపెనీలనేనని కేంద్రం కూడా స్పష్టంగా చెప్పింది. కేశినేని డెవలపర్స్ సంస్థ కోసం 2016లో నా సంతకం ఫోర్జరీ చేశాడు. అభివృద్ధిలోకి వస్తాడని భావిస్తే కేశినేని డెవలపర్స్ పేరుతో మోసాలకు పాల్పడ్డాడు. తెలంగాణలో 'రేరా' జరిమానా కూడా విధించింది.

# చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ రద్దు



**● రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించేవి ● రాష్ట్రానికి ఏ ఒక్క మంచి పని చేయని నేత చంద్రబాబు ● ఐదేండ్ల పాలనలో సంక్షేమానికి ఖర్చు రూ. 2.70 లక్షల కోట్లు ● చంద్రబాబు నిర్వాకం వల్లే అవ్వాతాతలు ఎండలో పడిగాపులు ● పెదకూరపాడు ఎన్నికల బహిరంగ సభలో ఏపీ సీఎం జగన్**

అమరావతి : రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని ఏపీ సీఎం జగన్ అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రతి పేద కుటుంబానికి లబ్ది చేకూరిందని తెలిపారు. చంద్రబాబు కు ఓటేస్తే ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ రద్దు అవుతాయని వెల్లడించారు. 14 ఏండ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్రానికి ఏ ఒక్క మంచిపైనా చేశారా అంటూ ప్రశ్నించారు. 2014లో కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు రుణ మాఫీ, ఇళ్ల స్థలాలు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణం ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ఐదేండ్ల పాలనలో రూ. 2.70 లక్షల కోట్లను అన్ని వర్గాల సంక్షేమానికి ఖర్చు చేశామని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఏపీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని జగన్ అన్నారు. రూ.వెయ్యి పెన్షన్‌ను రూ.3వేలు చేసింది మీ బిడ్డ జగన్. 39 లక్షల మందికి మాత్రమే బాబు పెన్షన్ ఇచ్చాడు.. మీ బిడ్డ జగన్.. 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాడు. లంచాలు, వివక్ష లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తున్నాం. చంద్రబాబు పాపిష్టి కళ్లు అవ్వాతాతలపై పడ్డాయి. నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పెన్షన్ అడ్డుకున్నాడు. బాబు హయాంలో పెన్షన్ల కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సివచ్చేది. చంద్రబాబు చేసిన పనివల్లే అవ్వాతాతలు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు.. ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా పెన్షన్లు ఇచ్చాం. అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ పంపించాం అని సీఎం జగన్ పేర్కొన్నారు.

పెన్షన్ల విషయంలో రాజకీయం జరుగుతోంది. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. పెంచిన అమ్మ ఒడి. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. కాపునేస్తం, ఈబీసీ నేస్తం. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. రైతు భరోసా, సున్నావడ్డీ. చంద్రబాబు చేసేవన్నీ మాయలు, కుట్రలు. అప్పుడే సూపర్ సిక్స్‌లో పెన్షన్ హామీని ఎత్తేశాడు. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్ర లేపడమే.. లకలకా లకలకా అంటూ పసుపుపతి రక్తం తాగుతాడు అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించండి




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణిస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను, ఎస్పీలను భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ ఆదేశించారు. ఈ నెల 13 న రాష్ట్రంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులతో న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు సంబందించిన పలు అంశాల్లో ఎన్నో సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాలను ఎంతో సునిశితమైన రాష్ట్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇటు వంటి సమయంలో అధికారులు అంతా ఎంతో అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిర్వహణలో ఎటు వంటి హింసకు, అల్లర్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పర్చాలని, ఎటు వంటి విధానపరమైన లోపాలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేంద్రాల్లో జరిగే ఎన్నికల సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వెబ్ కాస్టింగ్ పనిచేసే తీరును ఎన్నికల రోజు కంటే ముందుగానే ట్రయల్ రన్ ద్వారా పరీక్షించుకొని సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల రోజు వెబ్ కాస్టింగ్ ద్వారా రికార్డు అయ్యే ఫీడ్ ను భద్రపర్చుకోవాలన్నారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. షాడో ఏరియాల్లో ఉండే పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన కమ్యునికేషన్ వ్యవస్థను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వ్యక్తి గత శ్రద్ధ చూపుతూ ఎటు వంటి విమర్శలకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఓటింగ్ ఆలస్యంగా చీకటి పడే వరకూ జరగడం గత ఎన్నికల్లో గుర్తించడం జరిగిందని, అందుకు అనుగుణంగా తగు లైటింగ్, బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఎవరకూ ఎండకు గురికాకుండా క్యూలైన్లు అన్నీ షామియానాలతో కవర్ అయ్యే విధంగా చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులైన త్రాగు నీరు, ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

# జగన్ రెడ్డికి ఫోటోల పిచ్చి పరాకాష్టకు చేరింది

**● డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా? ● పెన్షన్ల కోసం బ్యాంకులు చుట్టూ తిప్పి అవస్తలు పెట్టారు ● సీఎస్ జవహర్ రెడ్డిని హెచ్చరిస్తున్నా వృద్ధుల క్షోభ మీకు తగలక మానదు ● ప్రజలు ఏడిస్తే సైకో ముఖ్యమంత్రికి ఆనందంగా ఉంటోంది ● ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేస్తాం, మీ భూములు కాపాడతాం మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం ● వెలిగొండను పూర్తి చేసి, పొదిలికి నీరు అందిస్తాం ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డిని ఓడించండి ● ఎమ్మెల్యేగా నారాయణరెడ్డిని, ఎంపీగా మాగుంటను గెలిపించండి ● పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు**

మార్కాపురం/పొదిలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మార్కాపురం ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే గెలుపు మనదే అని మన గెలుపును ఎవ్వరూ ఆపలేదని, అన్ స్టాప బుల్ అని అర్థమవుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. పొదిలి గతంలో వేరే నియోజకవర్గంలో ఉండేది నేడు మార్కాపురం నియోజకవర్గంలోకి వచ్చింది. రానున్న ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు, చరిత్రను తిరగరాసేందుకు, సైకో నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు మార్కాపురం ప్రజలంతా సిద్ధమా? జగన్ రెడ్డి పాలనలో రాజకీయాలు చౌకబారుగా తయారయ్యాయి. మొన్నటి వరకు గిద్దలూరులో ఓ ఎమ్మెల్యే అప్రతిష్ట పాలవ్వడంతో అక్కడి ప్రజలు ఛీ కొట్టారు...మార్కాపురంలో ప్రస్తుత ఎమ్మెల్యేను ఇక్కడి ప్రజలు ఛీ కొట్టారు...దీంతో ఇక్కడి ఎమ్మెల్యేని తీసుకెళ్లి గిద్దలూరులో జగన్ రెడ్డి పడేశాడు. ఇక్కడి చెత్త...గిద్దలూరులో బంగారం అవుతుందా? రాష్ట్ర ప్రజలను జగన్ రెడ్డి కుండ మార్పిడి చేసి మోసం చేస్తున్నాడన్నారు.

**భాస్కర్ రెడ్డి ఎర్రచందనం స్మగ్లర్**

ఈ ప్రాంతానికి తిరుపతి నుండి ఎర్రచందనం స్మగ్లర్ ను జగన్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా తీసుకొచ్చాడు. ఎర్రచందనం స్మగ్లర్ భాస్కర్ రెడ్డి....ఇలాంటి వ్యక్తి ఇక్కడ గెలిస్తే మీ పరిస్థితి ఏమవుతుందో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓ సైకో...అహంకారి..విధ్వంసకారుడు...మంచి చేయడం తెలియని వ్యక్తి...అన్నీ నాశనం చేయడం మాత్రమే తెలుసు. జగన్ రెడ్డి దోపిడీ చేయడంలో దిట్ట..ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాలో జగన్ అండ్ కో సిద్ధహస్తులు. రాష్ట్ర ప్రజలను వేధిస్తే సీఎం కు నవ్వు వస్తోంది...మనం కష్టపడితే జగన్ రెడ్డికి ఆనందంగా ఉంటోంది. ఉద్యోగస్తులపై 1,500కేసులు పెట్టి వేధించిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి.

**పెన్షనర్ల ఉసురు చీఫ్ సెక్రటరీకి తప్పక తగులుతుంది:**

పెన్షన్లు ఇవ్వడం జగన్ రెడ్డి కష్టంగా మారింది. పెన్షన్లు ప్రారంభించిన పార్టీ టీడీపీ. రూ.200పెన్షన్ ను రూ.2వేలకు పెంచిన పార్టీ టీడీపీ. రూ.2వేల నుండి రూ.3వేలకు పెంచడం జగన్ రెడ్డికి కష్టతరంగా మారింది.

రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇస్తాం. తెలుగుదేశంపార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ. గత నెలలో 1.50లక్షల సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చే వెసులుబాటు ఉన్నా...సైకో జగన్ పెన్షన్ తీసుకునే పేదవారిని, వృద్ధులను రోడ్డు మీదకు తెచ్చి పొట్టనపెట్టుకున్నాడు. ఈనెలలో అయినా పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి అందించాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కుదరదు అన్ని ఎన్నికల అధికారికి లేఖ రాశాడు. ఈనెలలో పెన్షన్లను బ్యాంకు ఖాతాల్లో వేసి వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. అకౌంట్లో డబ్బులు వేస్తే వృద్ధులు తీసుకోగలరా? పెన్షన్ల కోసం వృద్ధులను బ్యాంకులు చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. పెన్షనర్లకు పెద్ద కొడుకుగా ఉంటా...ప్రతి నెల 1వ తారీఖునే ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాను. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి పేదవారి ఉసురు తగులుతుందని గుర్తించాలి.

**జగన్ రెడ్డి సానుభూతికోసం డ్రామాలాడుతున్నాడు:**

ముఖ్యమంత్రి ఎప్పుడూ సానుభూతి కోసం వెంపర్లాడుతూ ఉంటాడు. 2014లో తండ్రి చనిపోయాడని ఓట్లు అడిగాడు...2019లో బాబాయ్ చనిపోయాడని చెప్పి ఓట్లు వేయించుకున్నాడు...అదేవిధంగా కోడి కత్తి డ్రామా ఆడాడు...2024 ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి కంటికి కనిపించని గులకరాయితో డ్రామాలాడాడు. రాష్ట్ర ప్రజలంతా ఆలోచించాలి...డ్రామాలాడే దోపిడీదారు కావాలా? సమస్యలను పరిష్కరించే పాలన కావాలా?

**వెలిగొండ పూర్తిచేసి మార్కాపురం, పొదిలి ప్రాంతాలను ఆదుకుంటాం:-**

మార్కాపురం నియోజకవర్గంలో సాగునీరు లేదు, త్రాగునీరు లేదు, బోరు పడే పరిస్థితి లేదు, ఉపాధి పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు. ఈ ప్రాంతంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రత్యేకంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి నీరు ఇవ్వాలని గతంలో మీరు నన్ను అడిగితే ఆ పనులు పరుగులు పెట్టించాను. మెయిన్ ఛానల్ పనులు 80శాతం పూర్తిచేశాను. రెండో ఛానల్ 60శాతం పూర్తి చేశాను. నేను అధికారంలో ఉండి ఉంటే 2020నాటికి వెలిగొండను పూర్తిచేసి నీళ్లను మీకు అందించేవాడిని. ఈ మధ్యే ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు రిబ్బన్ కత్తిరించాడు...కానీ నీళ్లు లేని పరిస్థితులు. జగన్ రెడ్డి డ్రామాల రాయుడు...ఈ డ్రామాలు మాకు వద్దు...నీళ్లు ఇవ్వండని ముఖ్యమంత్రిని ప్రజలు నిలదీయాలని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రి అయ్యాక వెలిగొండను పూర్తిచేస్తాను...పొదిలికి కూడా నీరు అందిస్తానని హామీ ఇస్తున్నాను. పొదిలి మండలాన్ని కూడా వెలిగొండ ఆయకట్టులో చేరుస్తాను. దొనకొండ



అందుబాటులో ఉంది...అక్కడ పరిశ్రమలు వచ్చే పరిస్థితి ఉంది. రామాయపట్నం పోర్టు వస్తే చాలా ఆదాయం వస్తుంది. కానీ జగన్ పాలనలో ఇవేమీ చేయలేదు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇండోనేషియాకు చెందిన ఏషియా పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమ రూ.25వేల కోట్ల పెట్టుబడితో వస్తే...దాన్ని జగన్ రెడ్డి తరిమేశాడు. ఈ జిల్లాకు న్యాయం జరగాలంటే...పొదిలికి న్యాయం జరగాలంటే...అది టీడీపీతోనే సాధ్యం.

**జగన్ రెడ్డికి ఫోటోలు పిచ్చి పరాకాష్టకు చేరింది:**

రాష్ట్ర ప్రజలకు చెందిన భూములన్నీ జగన్మోహన్ రెడ్డివే అనే విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటోలు వేసుకున్నాడు. దీని పేరు జగనన్న భూహక్కు పత్రం. ఈ భూమి మీ పితరులు మీకు ఇస్తే...జగన్ మీకు హక్కులు ఇవ్వడం ఏంటి? పాస్ పుస్తకం మీద తన ఫోటో వేసుకోవడం ఏంటి? జగన్ రెడ్డి ఫోటోలు పిచ్చి పరాకాష్టకు చేరింది. భూముల్లోని సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రెడ్డి తన ఫోటోలు వేసుకున్నాడు. జగన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే మీ భూములకు చెందిన ఒరిజినల్ పత్రాలు ఉండవు, పట్టాదారు పాస్ పుస్తకం ఉండదు, అడంగల్ ఉండదు, అన్నీ ఆన్ లైన్ అని చెప్పి మీ ఆస్తులను జగన్ రెడ్డి తాకట్టు పెట్టేస్తాడు..అవసరమైతే అమ్మేస్తాడు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. టీడీపీ ఉత్తరాంధ్ర జిల్లాల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నివాసంలో శుక్రవారం డివిజన్ ఇన్ చార్జ్ లు, బూత్ కన్వీనర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా కలుసుకోవాలన్నారు. కూటమి గెలుపే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని, జగన్ అయిదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు.

![fincare Small Finance Bank]

## బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

ఇది సాధారణ ప్రజలకు మరియు **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** కస్టమర్‌లకు, కింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుందని తెలియజేయడం. బ్రాంచ్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్‌లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని/కొత్త లొకేషన్‌ను సందర్శించాలని కోరడమైనది.

మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది బ్రాంచ్‌లోని బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.**

**"Annexure-A"**

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు కొరకు అమలు తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించ వలసిన నెం. |
|---|---|---|---|---|---|---|
| 1. | మెదక్ 10458 | తెలంగాణ | 08-06-2024 | బిల్డింగ్ నెం. 1-10-71/31, గ్రౌండ్ ఫ్లోర్, ఆటో నగర్ సాయి దత్తా థియేటర్, దగ్గర, హైదరాబాద్ రోడ్, మెదక్ - 502110 (తెలంగాణ) | నెం. 1-12-37/డి మరియు 1-12-37/సి, గ్రౌండ్ ఫ్లోర్, జంబికుంట స్ట్రీట్, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు ప్రక్కన, మెయిన్ బస్ స్టాండ్ ఎదురుగా, మెదక్ జిల్లా, మెదక్ - 502110 (తెలంగాణ | 8099271550 |

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

## బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఐఐఎఫ్ఎల్") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. క్రింది ఋణఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఆన్‌లైన్ ద్వారా **ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్** వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ **https://egold.auctiontiger.netలో 09.05-2024న మధ్యాహ్నం 3 గంటలనుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుంది.** వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం ప్లాట్‌ఫారమ్‌లో మరియు/ లేదా వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్‌ఫారమ్‌లో మరియు/ లేదా వేలం కేంద్రంలో అదే నిబంధనలు మరియు షరతులపై సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో తదుపరి ఏదైనా తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్ఎల్‌కి ఉంది. మిగిలిన వస్తువులను సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో ఉన్న వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పనిదినాలలో వేలం వేయబడుతుంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

**శాఖ పేరు: హైదరాబాద్ ఎస్ఎమ్-బీరంగూడ జిఎల్. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL23797520, GL26801978, GL26828287, GL26963007, GL26971501, GL27086359, GL27090434, GL27148354, GL27148942, GL27159989, GL27160068, GL27177328, GL27253316, GL27275840, GL27593944, GL27610037, GL27722709, GL28114843, GL28499451, GL28689538, GL29485140, GL29489633, GL29581143, GL29582319.
**శాఖ పేరు: హైదరాబాద్-హైద్-పటాన్చెరు. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL27241430, GL27247947, GL27320799, GL27374350, GL27390636, GL27474217, GL27475995, GL27537443, GL27559560, GL27579454, GL27677641, GL28188478, GL29582509.
**శాఖ పేరు: హైదరాబాద్-రామచంద్రపురం. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL25078362, GL27337158, GL27360664, GL27372674, GL27390293, GL27607934, GL27651374, GL27670980.
**శాఖ పేరు: నారాయణఖేడ్-నారాయణఖేడ్ జిఎల్. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL26908898, GL26915454, GL27429112, GL27449115, GL27559342, GL27579339, GL29730676.
**శాఖ పేరు: సంగారెడ్డి-వీరభద్ర నగర్ జిఎల్. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL26993894, GL26995040, GL27119281, GL27137716, GL27445321, GL27453911, GL27469982, GL27477138, GL27576266, GL27579978, GL28141278.
**శాఖ పేరు: జహీరాబాద్ - జిఎల్. గోల్డ్ లోన్ A/c. నెం.:** GL25121635, GL27055947, GL27196542, GL27218858, GL27262626, GL27275462, GL27493950, GL27517975, GL27566950, GL27581241, GL27658062, GL27672197.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ ఋణగ్రహీత(లు) ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా అంతవరకు అయిన వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు వారి ఋణ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఒక అవకాశాన్ని కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా వేలం తేదీ వరకు, అలా చేయని పక్షంలో బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు బ్యాలెన్స్ బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవర్ చేయబడతాయి. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.

**సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.**

**తేదీ: 04.05.2024**
**వేదిక: సంగారెడి**

సదరు/-
**అధీకృత సంతకం**
**ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్**

# వంద రోజుల్లో గంజాయి మాఫియాపై ఉక్కుపాదం

**● ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం ● జగన్ పచ్చి అబద్ధాల కోరు ● మద్యపానాన్ని నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్... ఆ మాట ఏమైంది..? ● ప్రకటనల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేయడంలో లేదు ● ప్రకృతి సంపద కొల్లగొట్టి వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు ● నాడు-నేడు అంటూ గొప్పలు..ఐదేళ్లలో 7,300 స్కూల్స్ మూత ● కైకలూరును స్మార్ట్ మున్సిపాలిటీగా మారుస్తాం ● జర్నలిస్టులను సైతం వైసీపీ ప్రభుత్వం వేధించింది ● కైకలూరు వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్**

కైకలూరు నుంచి ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించాలి. జగన్ మాత్రం వార్నింగ్ ఇస్తున్నట్లు చూపుడు వేలు చూపిస్తూ సిద్ధం..సిద్ధం అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా వేయించాడు. ఆ పోస్టర్లలో జగన్ హావభావాలు చూస్తే వైసీపీకి ఓటు వేయకపోతే చంపేస్తాం, నీ భూములు కబ్జా చేస్తాం. సంక్షేమ పథకాలు తొలగిస్తామని హెచ్చరించినట్లు ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చూపుడు వేలు చూపిస్తూ జగన్ మనకు వార్నింగ్ ఇస్తే మనం కూడా ఓటు అనే ఆయుధంతో ఆయన అవినీతి కోటలు బద్దలు కొడదామని అన్నారు. శుక్రవారం కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, ఏలూరు లోక్ సభ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరు అని చిన్నప్పుడు మనం పాఠాల్లో చదువుకున్నాం. అంతటి విశిష్టమైన కొల్లేరు సరస్సు నేడు కాలుష్య కాసారంగా మారిపోయింది. ఒకప్పుడు విదేశీ పక్షులకు విడిదిగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు నిర్జీవంగా మారిపోయింది. సగటు మనిషి కోరుకునేది సొంత ఇళ్లు, మంచి ఆరోగ్యం, కలుషితం కాని నీరు. ఇవేవి లేనప్పుడు ఉపయోగం ఉండదు. ఈ రోజు మన భూగర్భజలాలు చాలా వరకు కలుషితం అయిపోయాయి. తాగటానికి పనికి రాకుండా పోయాయి. మనం ఎంత సంపాదించి ఏం లాభం.

**ఎమ్మెల్యేకీ, ఆయన కొడుక్కి ఎందుకు భయపడాలి..?**

స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నియంత పాలన సాగిస్తున్నాడు. సహజ వనరులైన ఇసుక, మట్టి కొల్లగొడుతున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కొడుకు రైతులను బెదిరించి దాదావు 50 ఎకరాలు కబ్జా చేశాడు. ఎమ్మెల్యే, ఆయన కొడుకు అంటే ఎందుకంత భయపడుతున్నారు? వాళ్లు ఏమైనా పై నుంచి దిగొచ్చారా..? కైకలూరు ఏమైనా వాళ్ల సొంతమా..? సమాజం భయం గుప్పెట్లో ఉండిపోయింది. నేను వస్తే ఎండను సైతం లెక్క చేయకుండా ఇంత మంది యువత రోడ్ల మీదకు వచ్చారు. అలాగే నేను లేనప్పుడు కూడా అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి. నేను కైకలూరు నుంచి ఒకటే చెబుతున్నాను. ఏ ఎమ్మెల్యే అయినా ప్రజలను ఇబ్బంది పెడితే వారి అవినీతి కోటలు బద్దలు కొడతాం.

**జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు**

ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన రోడ్లను నిర్లక్ష్యం చేశాడు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ చేయలేదు. ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ ఇస్తామని హామీ ఇచ్చి జోన్ల విధానం తీసుకొచ్చాడు. మత్స్యకారులకు జీవనోపాధిని దెబ్బతీశాడు. ఇసుక, మద్యంపై వేలకోట్లు దోచుకున్నాడు. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడానికి, తిరిగి తొలగించడానికి రూ.2,300 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రకటనలకు మరో రూ. 400 కోట్లు, వాలంటీర్ల ద్వారా సాక్షి పేపర్ కొనుగోలు చేయడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేయడం తప్ప జగన్ ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదు. ఆయన పచ్చి అబద్ధాల కోరు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు. మాట తప్పాడు. మద్యపానాన్ని నిషేధించాకే ఓట్లు అడుగుతాను అన్నాడు. ఇప్పుడు రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్నాడు. మాట మీద నిలబడని ఇలాంటి వ్యక్తికి ఓట్లు అగితే అర్హత కూడా లేదన్నారు.

నాడు- నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేశాం అని గొప్పలు చెప్పుకునే జగన్ 7,300 ఎయిడెడ్ పాఠశాలు, కళాశాలను మూసేశాడు. ఈ ఐదేళ్ల కాలంలో 5 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులు దాదావు 62 నుంచి 68 వేల మంది చనిపోయారు. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైపోయారు. 25 వేల కిలోల మత్తు పదార్థాలు విశాఖ తీరంలో దొరికాయి. రాష్ట్రంలో 23 లక్షల మంది యువత గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కూటమి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతాం. వైసీపీ నాయకులు వారి జేబులో డబ్బులు తీసి మనకి సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. మనందరి కష్టార్జితంతో కట్టిన పన్నుల ద్వారా వారు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మన డబ్బుకు ముఖ్యమంత్రి అనేవాడు ధర్మకర్త మాత్రమే. మన



డబ్బులు ఇష్టానుసారం మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి దోచిపెడతాం అంటే కుదరదు.

కైకలూరు టికెట్ భారతీయ జనతా పార్టీకి కేటాయించడానికి బలమైన కారణం ఉంది. బీజేపీ నుంచి కామినేని శ్రీనివాస్ ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన మృదుస్వభావి, ఇచ్చిన మాటకు కట్టుబడే మనిషి. 2014లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్రానికి సేవలదిస్తున్నాడు. ఉద్దానం సమస్యను తీసుకెళ్లాను. చంద్రబాబు నాయుడు కి, నాకు వారధిలా పని చేస్తూ సమస్య పరిష్కారానికి ఆయన కృషి చేశారు. కొల్లేరు కాంటూరు సమస్యను గుర్తు పెట్టుకొనే ఈ ప్రాంతం నుంచి బీజేపీకి సీటు కేటాయించాం. ఆయన ను గెలిపించుకుంటే కాంటూరు సమస్యను తప్పక పరిష్కరిస్తారు. ముఖ్యంగా జనసైనికులు, వీరమహిళలు, జనసేన మద్దతుదారులకు చెబుతున్నాను. కూటమిని ఓడించడానికి జగన్ అనేక కుతంత్రాలు పన్నుతున్నాడు ఇక్కడ స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. కైకలూరులో మన కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్. ఆయన కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారు. అలాగే ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ కూటమి అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. వారిని అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనం తీసుకుందాం.

కైకలూరు దినదినాభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీగానే మిగిలిపోయింది. వైసీపీ పెద్దలు కైకలూరును మున్సిపాలిటీగా చేస్తామని చెప్పారు. ఇప్పటికీ కైకలూరు పంచాయతీ స్థాయిలోనే ఉండిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కైకలూరుని మున్సిపాలిటీగా మారుస్తాం. కైకలూరు, అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలను చతుర్ముఖ నగరాలుగా తీర్చిదిద్దుతాం. కలిదిండి మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం రైతుబజార్లు నిర్మిస్తాం. ముదినేపల్లి మండలంలో ధాన్యం నిల్వ చేసుకునే గోదాములు నిర్మిస్తాం. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. కైకలూరు మండలంలో ఈఎస్ఐ ఆస్పత్రిని తీసుకొస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం. కైకలూరు- ఏలూరు రూరల్ ప్రాంతాలను కలిపే విధానం బ్రిడ్జ్ నిర్మిస్తాం. కొల్లేరు సమస్యలు పరిష్కరిస్తాం. పెద్దిరెడ్డి అటవీ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ఏనాడైనా కొల్లేరు వైపు చూశారా..? ఒడిశాలో మాదిరి పక్షుల సంరక్షణ కేంద్రం నిర్మించాలని మాట్లాడారా..? ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేస్తే స్థానికంగా ఉన్న వందలాది మంది యువతకు ఉపాధి కల్పించవచ్చనే ఆలోచన చేశారా..? ఆయనకు ఎంతసేపు ఎర్రచందనం నుంచి వచ్చే డబ్బులు గురించే తప్ప మన కొల్లేరు గురించి ఆలోచించే సమయం ఎక్కడిది..? ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు అందరికీ నా శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలలో మీడియా కూడా ఒకటి. అలాంటి మీడియాను వైసీపీ ప్రభుత్వం భయపెట్టి తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూసింది. ఈ ఐదేళ్లలో 112 మంది జర్నలిస్టులపై దాడులు చేసింది.

# సంపాదకీయం

editpage@suryaa.com

నిత్యం వేలాది మంది అశేష జనభక్త కోటి సందర్శించే తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క వైభవాన్ని, అత్యంత మహిమాన్వితమైన ఆ ఏడుకొండలవాడు, తెల్ల నామాల వాడు, వడ్డీ కాసులవాడు, ఎల్లరు ఏలేటి వాడు, శంఖు చక్రాల వాడు ఇక్కడ అవతరించిన అత్యంత అవురూపమైన గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రం, పుణ్య, కర్మభూమి, ప్రపంచం లోనే ఎక్కువమంది, మిక్కిలి భక్తులు సందర్శించే రెండవ అతి పెద్ద దేవాలయంగా ప్రసిద్ధి గాంచిన ఈ వెంకటరమణుని, పరాంధముని, వరాలు ఇచ్చేవారైనా ఆ వెంకన్న స్వామి దివ్య మహిమలను గురించి వర్ణించడం ఎవరి తరం? ఎంత పొగిడిన తనివి తీరదు. ఏ క్షేత్రమేగిన, ఏ దేశమేగిన, ఎందుకాలిడిన పొగడరా ఈ భూమి భారతిని అంటారే ఆ విధంగా ఈ దీనజన వల్లభుడిని, అనాధ రక్షకుడిని, ఆపద మొక్కుల వాడిని, కరుణా కృాఎప కటాక్షల గురించి ప్రతి ఒక్క హిందువు గర్వపడేలా చెప్పుకునే అత్యంత అవురూపమైన

## నిత్యకళ్యాణం పచ్చతోరణం తిరుమల భక్త జన సందోహం!

ఈ సర్వాంగ సుందరమైన అత్యంత ప్రశాంత వాతావరణం లో నిత్యం వేదాలను ఆపసోపాన పట్టిన వేద పండితులచే అంగ రంగ వైభవంగా అనేక శాస్త్రోక్తమైన పూజలు, కైంకర్యాలు, సేవలు అందుకుంటూ భక్తుల కోరికలు నెరవేరుస్తూ వారికి కొంగుబంగారంగా బాసిల్లుతున్న ఈ నల్ల నల్లని వాడు, నీలి మేఘశ్యాముడు, వేంకటరమణుడు ఇలా దిన దిన వర్ధమానంగా వెలుగొందుతున్న తీరుతెన్నులు నిజంగా నభూతో నభవిష్యత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక సౌకర్యాల విషయానికి వచ్చేసరికి నిత్యం లక్ష మందిభక్తుల దాక సందర్శించే ఈ తిరుమల తిరుపతి దేవస్థానం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అశేష జన భక్త సముహరానికి ఉచిత కాటేజీ, ఉచిత దర్శనం, ఉచిత భోజనం, ఉచిత ప్రసాద వితరణ, త్రాగునీరు ఇలా ఎలాంటి ఇబ్బందులు, లోటు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఎంతో అంకితభావం తో, దృాఎఢ దీక్షతో తమ విధులు నిర్వర్తిస్తున్న తీరు ఎంతో హర్షణీయం, అభినందనీయం. ఏదిఏమైనా గత రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి విరుచుకుపడటం తో కోవిడ్ నిబంధనల మూలంగా భక్తుల సందడి, తాకిడి, రాకపోకలు తిరుమల తిరుపతి దేవస్థానానికి కాస్తంత తగ్గినా, ఈ మధ్యకాలం లో కరోనా తగ్గు ముఖం పట్టడం తో తిరిగి మళ్ళీ హిందూ భక్త ప్రభంజనం ఈ ఏడుకొండలవాని, నారాయణుని వద్దకు పోటేత్తడం ప్రారంభం అయ్యింది, మొదలయింది ఈ గోపాలుని, అందచందాల వాడైనా, గోవిందుని దర్శనార్థం, ఆయన లీలలతో ఎంతో విలువైన తమ జీవితాలను ఆనందమయం చేసుకోవడానికి. ఏమైన నిత్యం కనీవిని ఎరుగని విధంగా ఆ గోవిందుని, అది శేషుని దర్శనార్థం విచ్చేసే భక్త జన సౌకర్యార్థం వారికి సుఖమైన రీతిలో, సురక్షితంగా దర్శన భాగ్యం కలిగించేందుకు ప్రతి రోజు, ఎల్లవేళలా దాదావు 20,000 మంది దాక అహోరాత్రులు నిధులు అత్యంత నిజాయితీ గా నిర్వర్తిస్తున్న వారి సేవా తత్పరతకు, వారి అంకుటిత దీక్షకు ఒక్కసారి మనమంతా అంటే అశేష హిందూ భక్త జన కోటి అయిన మనమందరం వారికి జేజేలు పలుకుదాం, వారికి శతకోటి ధన్యవాదములు తెలియజేద్దాం! ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా!

# ఎవరికి ఓటువేద్దాం !!

నార్నె వెంకటసుబ్బయ్య
9290617819

కేజీవంకాయలు కొనాలంటే వుచ్చినవి , ముదిరినవి లేకుండాచూసి లేతవి మంచివికొంటాము. అలాంటిది ఒక రాష్ట్రభవిష్యత్తును కాపాడే , నిర్ణయించే వచ్చే సారస్వతక ఎన్నికలలోమనం ఏవిధమైన నిర్ణయంతీసుకోవాలి ?? అరాచక పాలనకు తిలోదకాలిద్దాం. చేలో మంచి విత్తనం వేస్తే మంచి పంటవస్తుంది. వుచ్చిపోయిన విత్తనం వేస్తే ఇవుడు మనరాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఉంటుంది. మరలా వుచ్చిన విత్తనాన్ని నీళ్ళుపోసి పెంచుదాం అనుకుంటే ఇకరాష్ట్రంలో అమ్మకానికికూడా ఏమీలేవు. డ కార్యాలయాలు ,కలెక్టరేట్లు కూడ తాకట్టు బెట్టారు .సారాయి అమ్మకాన్ని 25 వెలకోట్లకు తాకట్టుపెట్టారు. సెక్రటేరియట్ టాకట్టు పెట్టారు. ఇంటిలోని వస్తువును ఏదోకటి తాకట్టు పెడితేనే రేవు గడవదు. ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు సంబంధించిన విషయంలొ చాలాజాగ్రత్రగా అలోచించి ఓటువెయ్యవలసిన సమయం వచ్చింది .గుంటనక్కలు కులానికి కులానికి , మతానికి మతానికి , ఇంటి ఇంటికి మద్య ఘర్షణసృాఎష్టించి లాభం పొందాలనిచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రం 20 సంవత్సరాల వెనక్కిపోయింది. రేవు వచ్చే కొత్తముఖ్యమంత్రి ఎవరయినా , రాష్ట్రాన్ని గాడిలోపెట్టడానికి ఎంతో కష్టపడాలి. మనభవిష్యత్తు , మనపిల్లల భవిష్యత్తు , రాష్ట్రభవిష్యత్తు దృాఎష్టిలొ పెట్టుకుని వచ్చేఎన్నికలలో ఇవన్ని అలోచించి ,మంచి బలమైన విత్తనాన్ని చేలొనాటుదాము. వుచ్చిన విత్తనాన్ని పాతి పెడదాం. అవుడె మనందరిభవిష్యత్తు బాగుంటుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బీజేపీకి మరోసారి విజయం వరించేనా!!

● జాతీయ,అంతర్జాతీయ నివేదికలతో పార్టీ శ్రేణుల్లో కలకలం ● అదుపు తప్పిన నిత్యావసర ధరలు
● ఎలక్టోరల్ బాండ్లపై కోర్టు తీర్పు ప్రభావం ● డబల్ ఇంజన్ సర్కారుల్లో కనిపించని అభివృద్ధి ఫలాలు
● అందలం ఎక్కించిన అవినీతి వికటాట్టహాసం ● ఉపా చట్టం మాటున రాజ్యాంగ హననం
● పత్రికా స్వేచ్ఛపై నిర్బంధాలు విధింపు ● రాజ్యాంగం,పౌర హక్కుల రద్దు భయం వెంటాడుతోంది
● 5-ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమా?

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

మన దేశంలో మొత్తం 7 విడుతలుగా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రెండు విడతల ఎన్నికలు ముగిసాయి. ఈ రెండు దశల్లోనూ మునుపటికంటే ఓటిగ్ శాతం తగ్గింది. ఎందుకో ప్రజలు ఎన్నికలలో పాల్గొనటంలో ఆసక్తి చూపటం లేదు. బహుశా ఎండలు తీవ్రంగా ఉండటం కూడా ఒక కారణం కావచ్చు. మన దేశంలో సాధారణ ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నులను చారిత్రకంగా గమనిస్తే, పట్టణాలు,నగారాల కంటే పల్లెల్లో; చదువుకున్న వారికంటే.. చదువు రానివారు; ఉద్యోగుల కంటే నిరుద్యోగులు; యువకుల కంటే వయసు మీద పడినవారు; పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా తమ ఓటు హక్కును సార్థకం చేసుకుంటున్నారు. నిజానికి ఉద్యోగులకు వేతనంతో కూడిన శెలవను ప్రభుత్వం ప్రకటించినా వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవటం లేదు. విందు,వినోదాలకు,విశ్రాంతికి వారు ఆ విలువైన సమయాన్ని వాడుకుంటున్నారు. కాసేపు ఎండలో నిలబడి తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవటానికి బద్ధకిస్తున్నారు. ఓటువేయటం పౌరులకున్న హక్కు మాత్రమేకాదు. అది ఒక ప్రజాస్వామిక బాధ్యత కూడా. తమ ఓటు హక్కును వినియోగించుకోవటంలో అశ్రద్ధ చూపిన వారికి ప్రభుత్వ విధానాలను,వాటి అమలు తీరును విమర్శించే నైతిక హక్కు ఉండదు. వారికి ఏ అభ్యర్థీ నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేసి తన నిరసన తెలపవచ్చు. తిరిగి మూడోసారి అధికారం చేపట్టడానికి ఎన్ డీఏ, బిజెపి కూటమి మోదీ గ్యారెంటీ ల పేరుతో ముమ్మర ప్రచారం చేయాలని నిర్ణయించింది. అందుకు ప్రధాన ప్రచార, ప్రసార సాధనాలను వినియోగించటం, సోషల్ మీడియా ను పెద్ద ఎత్తున వినియోగించటం ద్వారా గత దశాబ్ధకాలంలో జరగని అభివృాఎద్ధి జరిగినట్లు ప్రచారం చేయంతో పాటు 2047 నాటికి 'వికసిత భారత్' గా ఈ దేశాన్ని తీర్చిదిద్దుతామని వాగ్దానం చెస్తున్నది. ప్రస్తుతం దేశం 'ఆత్మ నిర్భర్ భారత్' గా మారిందని చెస్తున్న ప్రచారంలో నిజమేమిటో ప్రజల అనుభవంలో ఉంది. అయోధ్యలో రామ మందిర ప్రతిష్టాపన మహోత్సవం తరువాత బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం పెరిగింది. మోదీ కీర్తి ఈ దేశ ధనికుల్లోనూ,గ్రామాలలోను బాగా పెరిగింది. సెంటర్ ఫర్ డవలెప్ మెంట్ సర్వేలో సుమారు 44 శాతం ఆయనకు అనుకూల గ్రాఫ్ పెరిగింది. అయితే నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల,యువతలో ఉద్యోగ,ఉపాది అవకాశాలు తగ్గటం వల్ల సుమారు 39 శాతం మంది అసంతృా ఎప్తి కనిపిస్తుదని ఆ నివేదిక చెబుతుంది. మొత్తంగా గడిచిన రెండు విడతల ఎన్నికలలో ఓటింగ్ శాతం తగ్గటం,తమ పార్టీకి క్రమంగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని చూచాయిగా సమాచారం అందటంతో బీజేపీ కలవరపడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ 144 కోట్ల జనాభాలో దారిద్ర రేఖకు దిగువున 30 శాతం మంది ప్రజలు ఉన్నట్లు ఆర్ బీఐ మాజీ అధ్యక్షుడు రంగరాజన్ నేతృాఎత్వంలోని కమిషన్ నివేదిక చెబుతుంది. మోదీ ప్రభుత్వం గత పదేళ్ళలో 25 కోట్ల మందిని దారిద్ర రేఖ నుండి ఎగువకు తెచ్చామని చెప్పింది. కానీ,అదే సందర్భంలో 81 కోట్ల పేదలకు రాబోయే 5 ఏళ్ళలో నెలకు 5 కిలోల చొప్పున ఉచిత ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తామని గట్టిగా చెబుతుంది. అంటే ఈ పథకం ద్వారా పరోక్షంగా దేశంలో దారిద్రం ఉన్నట్టు ఒప్పుకోవటమే కదా! బీజేపీ పాలనలో 1 శాతంగాఉన్న కార్పోరేట్లకు 40 శాతం దేశ సంపద పోగు పడినట్లు, 50 శాతం అట్టడుగు జనాభా చేతిలో కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉందని 'ఆక్స్ ఫాం' నివేదిక స్పష్టంగా కుండలు బద్దలు కొట్టింది. 2020 నాటికి దేశంలో శత కోటీశ్వర్లు 102 నుంచి 165 కు పెరిగారు. దేశ ఆర్థిక సంపద మొత్తం కార్పోరేట్ల చేతుల్లోనే ఉందని చెప్పడానికి ఇంతకు మించిన ఉదాహరణ వేరే అవసరం లేదు. మోదీ పాలనలో జరిగిన గతపదేళ్ళ అభివృాఎద్ధిని ఒకసారి పరిశీలిస్తే, 2014 లో పెట్రోల్ ధర రూ.71 ఉంటే 2024 నాటికి రూ.102 అయింది. ఆనాటి క్రూడాయిల్ బ్యారెల్ ధర రూ.113 డాలర్లు. అదే 2024లో క్రూడాయిల్ బ్యారెల్ ధర రూ.83.మాత్రమే అయినా పెట్రోల్ ధర తగ్గలేదు. అలాగే, వంట గ్యాసు ధర 2014 లో రూ.410 మాత్రమే. 2024లో రూ.1160 కి పెరిగింది. అలాగే 2014 లో భారత దేశ రుణ భారం రూ.55.85 లక్షల కోట్లు. 2024 ఈ పదేళ్ళ కాలంలో 155.31 లక్షలకు చేరింది. అలాగే 2014 లో డాలర్ తో రూపాయి విలువ రూ.62 అది కాస్త 2024 నాటికి రూ.86 కి పెరిగింది. పెద్ద నోట్ల రద్దుతో నల్లధనాన్ని అరికడతామని చెప్పారు. మోడీ రూ.1000 నోటు రద్దు వలన 99 శాతం నోట్లు బ్యాంకుకు వచ్చినప్పటికీ బ్లాక్ మనీ మాత్రం తిరిగి రాలేదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. 2024 నాటికి 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో 50 శాతం విధించారు. దేశ ఉద్యోగితా శాతం పెంచుతామన్నారు. కానీ, ప్రపంచంలోకెల్లా అతి తక్కువ ఉద్యోగిత మన దేశంలోనే ఉంది. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. అంతర్జాతీయ 'ఆకలి సూచిలో' మన దేశం 111 స్థానానికి దిగజారింది. అలాగే బీజేపీ వాగ్ధానలలో మరో ముఖ్యమేనది మహిళల రక్షణ (బేటీ బచావో, బేటీ పడావో) కానీ మణిపూర్ లో మహిళలపై అత్యాచారాలు, హత్యలు,జరిగాయి. అక్కడ గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించి సామూహికంగా రేప్ చేసి చంపారు. రక్షించబోయిన ఆమె సోదరుణ్ణి ధారుణంగా ఆమె కండ్లముందే చంపారు. అక్కడి వందలాది ఆదివాసీల ఇండ్లను, చర్చీలను అగ్నికి ఆహుతి చేశారు. డబల్ ఇంజెన్ సర్కార్ చేష్టలుడిగి చూసింది. కనీసం పార్లమెంట్ లో మోది నోరు విప్పి ఒక్క ప్రకటన కూడా చేయలేదు. బిజెపి ఎంపీ బ్రిడ్జిభూషణ్ మహిళా మల్లయోధులను లైంగిక వేధించాడని వారు ఆరోపణలు చేశారు. వారి విజ్ఞప్తులను మోదీ ప్రభుత్వం పట్టించుకో లేదు. కనీసం వారి విషయపలో పార్లమెంటులో చర్చ జరగలేదు. ఈ విషయంలో మోదీజీ మౌనం పాటించారు.

అలాగే, అవినీతి అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కానీ, కుబేరుల అక్రమ సంపాదనలో రూ.16 వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బిజెపికే రూ.8250 కోట్లు వచ్చాయి. ఎన్నికల బాండ్లు ఇచ్చిన వారికి వాణిజ్య లైసెన్సులు,కాంట్రాక్టులు, అందించడంలో క్విడ్ ప్రో కో తో సహకరించారు. ఇప్పటివరకు ఈడీ పెట్టిన కేసుల్లో 0.42 శాతం మాత్రమే పరిష్కారం అయ్యాయి. పైగా ఈడి అధికార పరిధిని 140 రకాల నేరాలకు విస్తరించారు. 2014- 2022 మధ్య అరెస్టయినా 121 మంది రాజకీయ నాయకుల్లో 115 మంది ప్రతిపక్ష నేతలే కావడం గవర్నర్హం. ఎన్నికల సమయంలో ధన ప్రవాహాన్ని కట్టడి చేస్తామని వాగ్దానం చేశారు. 2024 ఏప్రిల్ 17 నాటికి దేశంలో రూ.4,600 కోట్లు పట్టుకున్నారు. అంటే, సగటున రోజుకి 100 కోట్ల రూపాయలు చొప్పున పట్టుకున్నారు. పట్టుబడని ధనం ఇంకెతుంటుందో! బీజేపీ పాలిత రాష్ట్రాల్లో డబల్ ఇంజెన్ సర్కార్ వల్ల అభివృాఎద్ధి బాగా జరిగినట్లు చేస్తున్న ప్రచారంలో అతిశయోక్తి తప్ప వాస్తవం కనపడటం లేదు. పైగా ఆయా రాష్ట్రాల్లో దారిద్రం,నిరుద్యోగం హద్దులు దాటి పెరుగుతుంది. అంతే కాక శాంతి భద్రతలు ఘోరంగా క్షీణించాయి. ప్రస్తుతం బీజేపీ 'వాషింగ్ మిషన్' రాజకీయాలపై దేశమంతటా చర్చ జరుగుతుంది. అంటే, వేల కోట్ల రూపాయలు మింగేసిన అవినీతిపరులు తమ పార్టీలోకి వచ్చాక వారి అవినీతి ఆరోపణలు తొలగించి వేస్తున్నారు. ఉదాహరణకు అశోక్ చౌహాన్ (కార్గిల్ కుంభకోణం), అజిత్ పవార్ (25వేల కోట్లు),నవీన్ జిందాల్ (ఎన్నికల బాండ్లు)గాలి జనార్ధన్ రెడ్డి(వేల కోట్ల ఐరన్ ఓర్ గనుల తవ్వకాలు),తపస్ రాయి,సువేంద్రరాయ్ లాంటి 60 మందికి వాషింగ్ మిషన్ పథకం కింద అవినీతి నేరాలను తొలగించారు. ఇప్పటికీ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత సోరెన్ తో పాటు అనేకమందిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా జైలులో పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి మధు కోడాను అక్రమ గనుల కేసుల్లో అరెస్టు చేసి,అతని భార్యను బీజేపీలో చేర్చుకొని కేసు ఉపసంహరింపజేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాజేసీ,ప్రాథమిక హక్కులను హరించి వేస్తున్నారు. 370 ఆర్టికల్ సవరణతో జమ్ము కాశ్మీర్ లో శాసనసభన రద్దుచేసి, రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విడగొట్టారు. రాష్ట్రాలకు వచ్చే పన్ను ఆదాయాన్ని తగ్గించడానికి



,ముఖ్యంగా బీజేపీ యేతర రాష్ట్రాల ఆదాయాన్ని దెబ్బ కొట్టడానికి ఒకే పన్ను విధానం 'జీఎస్ టీ' తెచ్చింది. బ్యాంకులకు వేలకోట్ల రూపాయలను ఎగనామం పెట్టిన కార్పొరేట్లకు తిరిగి రుణాలు ఇవ్వడానికి బ్యాంకుల సవరణ చట్టం ద్వారా 27 బ్యాంకులను,12 గ్రూవులుగా మార్చారు. అక్రమ లావాదేవీలతో అధిక ఆదాయాన్ని ప్రకటించిన అధాని సంస్థలపై అమెరికన్ సంస్థ హిండెన్ బర్గ్ చేసిన పరిశోధనలను పార్లమెంటులో చర్చించడానికి మోదీ ప్రభుత్వం నిరాకరించింది. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని రాజ్యాంగ విరుద్ధంగా కొనసాగిస్తుంది. ఒకే భాష, ఒకే సంస్కృాఎతి, ఒకే టారిఫ్, ఒకే ఛానల్ పేరుతో విద్యా విధానాన్ని, విద్యుత్ ఛక్తిని,మీడియాను కేంద్రం ఆధీనంలోకి తీసుకున్నది. త్రిశూలం పేర ఈడి,ఐటి,సిబిఐ సంస్థలతో ప్రతిపక్షాలపై దాడులు సాగిస్తుంది. ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. అక్రమంగా 'ఉపా' చట్టం కింద మేధావులను అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన 60 మంది జర్నలిస్టులు హత్యలకు గురయ్యారు. న్యూస్ క్లిక్ సంస్థ ఎడిటర్ ప్రబీర్ వురకాయస్థను జైలులో పెట్టారు. రాష్ట్ర హక్కులను కాజేసే విధంగా రాజ్యాంగ చట్ట సవరణలు చేశారు. పౌరసత్వ సవరణ చట్టంతో అఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వ హక్కు అమలకు వూనుకుంటున్నారు. ముస్లింలకు ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెబుతున్నారు. ముస్లిం పర్సనల్ లా ను రద్దుచేస్తామని అంటున్నారు. పార్లమెంటును రాజ్యాంగబద్ధంగా నిర్వహించకుండా బిల్లులు అన్నింటినీ 'మూజువాణి' ఓటుతో అంగీకరింపజేస్తున్నారు. పార్లమెంటు సమావేశ కాలన్ని సగానికి కుదించారు. బీజేపీ మూడోసారి అధికారానికి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి,అధ్యక్ష తరహా పాలన తేవడం జరుగుతుందని ఆర్ఎస్ఎస్ ప్రచార చేస్తున్నది. గవర్నర్ల వ్యవస్థ ద్వారా బీజేపీ యేతర రాష్ట్రాల శాసనసభల్లో ఆమోదించిన బిల్లులను అంగీకరించకుండా పెండింగ్ లో పెట్టారు. తమిళనాడు,కేరళ,తెలంగాణ రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయనప్పటికీ గవర్నర్ల వ్యవస్థలో ఎలాంటి మార్పు రాలేదు. ఎన్నికల కమిషన్ ఏర్పాటుకు ప్రధాని, ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు జడ్జితో త్రిసభ్య కమిటీని సూచించాల్సి ఉంది. కానీ సుప్రీంకోర్టు జడ్జిని తొలగించి కేంద్ర క్యాబినెట్ మంత్రితో త్రిసభ్య కమిటీ వేసి ప్రస్తుత ఎన్నికల కమిషన్ ను రికమండ్ చేసి భారత అధ్యక్షుని చేత ఆమోదింప చేసుకున్నారు.. దేశాన్ని 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగాను,ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థ గాను తయారు చేస్తామని ఆర్ఎస్ఎస్ నేతృాఎత్వంలో ఉన్న బీజేపీ నిరంతరం ప్రచారం చేస్తుంది. ప్రపంచంలో 1వ, స్థానంలో అమెరికా (26 ట్రిలియన్ డాలర్ల జీడీపీ) 2వ, స్థానంలో చైనా (17.57 డాలర్ల జీడీపీ) 4.23 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జర్మనీ,4.21 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్ దేశాలు ఉన్నాయి. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ 3.7 ట్రిలియన్ డాలర్లతో 5వ స్థానంలో ఉంది. 3,4 స్థానాలను అధిగమించలేని దేశ ఆర్థిక పరిస్థితి మనది. అయినా మోదీ ప్రభుత్వం కుహన ఆర్థికవేత్తల ద్వారా 3వ స్థానానికి ఎదగగలమని ప్రచారం చేయిస్తున్నది. తలసరి ఆదాయంలో ప్రపంచంలో 120 స్థానాల్లో ఉన్నాము. కానీ, జనాభాలో మొదటి స్థానంలో ఉన్నాం. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి అంగీకరించని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద చర్యలతో రెచ్చగొట్టి ప్రజలు మధ్య విభజన చేస్తున్నది. రామాలయంలో రాముడు విగ్రహ ప్రతిష్టకే వేలకోట్లు రూపాయిలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. మతాల మధ్య ఘర్షణ సృాఎష్టించి మూడోసారి గెలవడానికి ఎన్నికల గ్యారెంటీలను ప్రచారం చేస్తున్నది బీజేపీ. 10 సంవత్సరాల అనుభవం తరువాత మోదీ గ్యారెంటీలు అమలు సాధ్యమేనా? మొత్తంగా భారత ఓటర్లు మూడో సారి గెలువు పై ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# దేశం మొత్తం మీద సంపద సృష్టి చేయగలిగిన ఆర్థిక బ్రహ్మలెవరు?

● బ్రహ్మాండమైన నాయకుణ్ణి నేనేనంటూ చెప్పుకుంటున్న నాయకులు ● వారికి వంతపాడే ఆర్థిక మేధావులు, బాకాలూదే మీడియాలు ● అన్ని శాఖల్లో పన్నులు విపరీతంగా పెంచి మద్యం ఏరులై పారిస్తే సంపద సృష్టా?
● సామాజిక బాధ్యతగా మానవవనరులు సద్వినియోగం కావాలి
● ఆర్థికంగా ప్రజలంతా దిగువ మధ్య తరగతి గీతదాటి వస్తేనే సంపద సృష్టి

జోస్యుల వేణుగోపాల్,
9440436806

సంపద సృాఎష్టి అంటే సామాన్య ప్రజానీకం కంగారుపడే పరిస్థితులొచ్చాయి. మన తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద సంపద సృాఎష్టి చేయగలిగిన ఆర్థిక బ్రహ్మగా, బ్రహ్మండమెన నాయకుణ్ణి నేనేనంటూ చెప్పుకుంటున్న నాయకులు, వారికి వంతపాడే ఆర్థిక మేధావులు, వారికి బాకాలూదే మీడియా సంస్థల వారు కోల్లలుగా ఉన్నారు మనకు. థాబ్దాలుగా ఎన్నికల ముందు సభల్లో సహస్రనామార్చనలా వినపడే ఈ సంపద మంత్రం అధికారంలోకి రాగానే వారికి వినపడని నిశ్శబ్ద తంత్రమె సుదీర్ఘకాలం తాము అధికారంలో ఉన్నా కూడా పేదల బ్రతుకుల్లోకి ఈ సంపద జొరబడదు. పరిధి దాటిన అప్పుల కుప్పలతో జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఖజానా ఖాళీగా దర్శనమిస్తుంటుంది. ఇక కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జి.ఎస్టీ, ఏకపన్ను వివిధ రాష్ట్రాల్లో విభిన్న విశ్వరూపమె ఏదికొన్నా, ఏది తిన్నా జేబులు ఖాళీచేస్తోంది. ఇది కేవలం ప్రభుత్వాలకు మాత్రమే సంపద సృాఎష్టి. కేంద్రం వివిధ పథకాలకు రాష్ట్రాల వాటా క్రింద ఇస్తున్న నిధులు పక్కదారిపట్టి ఏ ఖాతాలోనో సంపదగా పోగై ఉండవచ్చు. దేశంలోను రాష్ట్రాల్లోను సామాజిక బాధ్యతగా మానవవనరులు సద్వినియోగమె ఆర్థికంగా ప్రజలంతా దిగువ మధ్య తరగతి గీతదాటి వస్తే సంపద సృాఎష్టి జరిగినట్లే. జాతీయ ఆదాయం పెరిగినట్టే. ప్రభుత్వాల మనుగడకోసం, స్వార్ధపూరితమెన ఆలోచనలతో ఇసుక మొదలు, కరెంటు, వాటర్, ఆస్తి పన్నులు, నిత్యావసర వస్తువుల రేట్లు చుక్కలనంటించి, అన్ని శాఖల్లో పన్నులు విపరీతంగా పెంచి మద్యం ఏరులె పారించి, అదే సృాఎష్టించిన సంపదని భ్రమింపజేస్తే ఆ భారాన్ని భరించలేక ప్రజలు ఇక్కట్లపాలవుతున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలైతే వృాఎత్తిపన్నులు, చెత్తపన్నులు అంటూ కొత్తపన్నుల బాట పట్టాయి. దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం జరిగి థాబ్దాలు దాటుతున్న కనీసం రిపేర్లకు నోచుకోకపోయినా టోల్ టాక్స్‌తో తోలు తీసేస్తారు. ఇది చాలదన్నట్లు ఆస్తి వారసత్వపు సంపదపై కూడా పన్నులు విధించాలనే మెరుపులాంటి ఆలోచనను కూడా సంపద సృాఎష్టిలో భాగస్వామ్యం చేద్దామనుకుంటున్నారు. భూమి, అడవులు, సముద్ర, నదీ జలాలు, రవాణా, ఖనిజ సంపదలు దోపిడీకి గురవ్వకుండా సద్వినియోగం చేయగలిగితే సంపద సృాఎష్టి జరుగుతుంది. ప్రపంచ బ్యాంకులనుండి అప్పులు తేవడం, పేదల భూమిలన్నీ తక్కువ రేటుకు లాక్కుని ప్రభుత్వ బిల్డింగులు కట్టడం, అదే సంపద సృాఎష్టి అనుకుంటే దానికి అనుభవం అక్కరలేదు. ఏదో రకంగా మళ్ళీ మేమే గెలుస్తామని ధైర్యముంటే చాలు. నేనేసిన రోడ్లపై నడుస్తూ, నేనిచ్చిన కరెంటు వాడుకుంటూ, మా పాలనలో మాత్రమే కాపాడబడుతున్న ఈ భారతదేశంలో నివసిస్తూ, మనుషులనే కాదు దేవుళ్ళను కూడా కాపాడుతున్న నాకెందుకు ఓటెయ్యరనే ఓటరునే ప్రశించే తెగువతనం పాలకుల్లో కనబడు తుంది. నాణ్యమెన ఉచిత విద్యనందించడంతో పాటు విదేశీ విద్యకు తోడ్పాటునందిస్తే విదేశాల్లో ఉద్యోగాలు చేసి మనదేశానికి సంపదను పంపుతారు. నాణ్యమెన ఉచిత వెద్యం ప్రభుత్వమే అందించి, ప్రజలకు ఖర్చు తగ్గిస్తే అరోగ్యమెన సమాజంతోపాటు ప్రజలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది. సన్న, చిన్నకారు రైతులకు నాణ్యమెన సబ్సిడీ విత్తనాలు, సరికొత్త సేద్యపు విధానాలు, నిరంతర నీటి సరఫరా, పంటలకు గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం శ్రద్ధ పెడితే రైతే రాజె సంపదని సృాఎష్టిస్తాడు. అంతేకాని ఆత్మహత్యల సౌధాలపై అర్ధిక జి.డి.పి.లెక్కలు వేయకూడదు. ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టి దివాలా తీయిస్తున్న ఉచిత పథకాల వునాదుల పిల్లర్లపై పార్టీలను, ప్రభుత్వాలను నిలబెట్టరాదు. అత్యధిక జనాభా కలిగిన దేశంగా ముందువరసలో ఉన్న మనం ఐక్యరాజ్య సమితి 2019 లెక్కల ప్రకారం సుస్థిరాభివృాఎద్ధి సాధన సూచికలో అమెరికా, డెన్మార్క్ లాంటివి 40వ స్థానం లోపలుంటే మనం 115 వ స్థానంలో ఉన్నాం. ఇది మన పాలకుల సుదీర్ఘ కార్య నిర్వాహక సామర్ధ్యము. ప్రణాళికా బద్ధంగా మానవ వనరుల అభివృాఎద్ధి చేసి వచ్చిన ఆదాయంలోనుంచి పేద వాళ్ళకు ప్రభుత్వాలు పన్నురహిత ఉచిత సేవలు అందిస్తూ స్వయం ప్రకాశంగా ఎదిగేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రయత్నిస్తే అదే సంపద సృాఎష్టి. ప్రభుత్వ శాఖల్లో వారి జీతభత్యాలు, ఇతర్రతా ఉచిత సౌకర్యాలతోపాటు, పావలా పనిచేసి పదిరూపాయల ప్రచారం కోసం చేసే ప్రభుత్వ ఖర్చు, ఇవన్నీ తగ్గించే పొదుపుద్వారా సంపద సృాఎష్టి జరుగుతుంది. సౌర విద్యుత్తు ఉత్పత్తి ద్వారా విద్యుదుత్పాక ఖర్చుతోపాటు నీటి వినియోగం తగ్గించవచ్చు. అపారమెన నీటి వృాఎధా అరికట్టడం, అటవీ వృాఎక్ష సంపదను కాపాడడం ద్వారా ఔషధ రూపంలో మందుల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు. ఏదెన మామూలు మనిషి జీవనం మెరుగుపడే విధంగా చేస్తే అదే సంపద సృాఎష్టి. పాలనలో విధానపరమెన నిర్ణయాలు తీసుకోకుండా చేయాలంటే సంపద సృాఎష్టించడానికి ఏనాయకుని వద్దనెనా ఏవెనా తంత్రవిద్యలు, మంత్రదండాలు ఉన్నాయేమో తెలియదు మరి!



# కూటమిది ఆచరణాత్మక,అభ్యుదయ మేనిఫేస్టో!

నీరుకొండ ప్రసాద్
9849625610

తెలుగుదేశం కూటమి ప్రకటించిన ఎన్నికల మేనిపెస్టో చరణాత్మక,అభ్యుదయ మేనిపెస్టో గా అన్ని వర్గాల వారు అభిప్రాయ పడుతున్నారు. ఈ మేనిపెస్టో ద్వారా ప్రకటించిన పథకాలు పేదల భవిష్యత్ కు,వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహద పడగలవు. సంక్షేమం-అభివృాఎద్ధి- సామాజిక న్యాయం చంద్రబాబు ఆదేశిక సూత్రాలు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ సూత్రాలు పాటిస్తూ పరిపాలన సాగించడం చంద్రబాబు లక్ష్యం. కూటమి ఆచరణాత్మక పథకాలే ప్రకటించారు తప్ప,ఆచరణ సాధ్యం కానీ పథకాలు ఏవి ప్రకటించలేదు. రాష్ట్రంలో అధికార పార్టీ ఇష్టాను సారం సాగిస్తున్న దోపిడిని,ఆర్థిక అరాచకత్వాన్నిఅరికడితే ఇటువంటి పథకాలు మరెన్నో అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. సంపద సృాఎష్టించి సంక్షేమాన్ని పేదలకు పంచి, వారి భవిష్యత్ కు భరోసా కల్పించాలన్నేదే తెలుగుదేశం సంకల్పం. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారి అవసరాలు ఏమిటో గుర్తించి అభ్యుదయ మేనిఫెస్టోను కూటమి రూపొందించింది. దోపిడీ, అవినీతిని అరికట్టి సంపద సృాఎష్టించడం ద్వారా పథకాలు అమలు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. పేదల కష్టాలు, గుండెచప్పుడు నుంచే ఈ మేనిఫెస్టో రూపొందింది. ఈ మేని పెస్టో పేదల భవిష్యత్ ముఖచిత్రాన్ని మార్చబోతోంది. మేనిపెస్టో పేదలను ఆర్థికంగా సుస్థిరం చెయ్యనున్నది. కూటమి ప్రకటించిన ప్రజా మేనిపెస్టో వెలిగిపోతుంటే వైసిపి ప్రకటించిన మేనిపెస్టో వెలవెల బోతున్నది. మేనిపెస్టో ప్రకటించలేక,పాలన మావల్లకాదని చేతులెత్తేశారు జగన్ రెడ్డి. ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు, కొర్రీలు లేకుండా అర్హులైనా వారందరికి సంక్షేమ పథకాలు అందించాలని కూటమి నిర్ణయించడం శుభపరిణామం. కూటమి అధికారం లోకి వస్తే పెద్ద ఎత్తున సంక్షేమం-అభివృాఎద్ధి యజ్ఞం చేపట్టనున్నట్లు మేని పెస్టో ద్వారా వెల్లడించారు. జగన్ రెడ్డిది అంతా మాయా సంక్షేమం. నవ మోసాలతో ప్రజల్ని వంచించారు. అయిదేళ్లుగా నవరత్నాల పేరుతో ప్రజలకు పేలాలు పంచి దులాలు దోచుకున్నారు. కూటమి మేనిపెస్టో జరగ బోతున్న ఎన్నికల్లో ఓట్ల వర్షం కురిపించబోతున్నది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కూటమి మేనిపెస్టో ముందు వైసిపి మేనిపెస్టో దిగతుడువుగా మిగిలిపోయింది. కూటమి అద్భుత మేనిపెస్టో ప్రకటనతో వైసిపి ఆత్మరక్షణలో పడింది. వైసీపీ మేనిఫెస్టో ఎండమావిని తలపిస్తుండగా,తెలుగుదేశం కూటమి ఎన్నికల ప్రణాళిక అద్భుతంగా,ఆచరణాత్మకంగా ఉందని అన్ని వర్గాలకూ ఆమోద యోగ్యంగా ఉందని సర్వ త్రా హర్షం వ్యక్తమవుతున్నది. వైసీపీ కేవలం గతంలో అమలు చేసిన పథకాలపై ఆధారపడి ఈసారి ఎన్నికల ప్రణాళిక ప్రకటించింది తప్ప అంతకు మించి పేద వర్గాల అభ్యున్నతికి ఉపయోగ పడే కొత్త పథకాలు ఏమి లేవు. సాదాసీదాగా పాత పథకాలనే కొనసాగిస్తామని పేర్కొన్నది. ప్రస్తావించిన కొత్త అంశాలు కూడా పరిమితంగా వున్నాయి. వైసీపీ మేనిఫెస్టోతో పోలిస్తే తెలుగుదేశం కూటమి తన మేనిఫెస్టోలో పేద వర్గాలకు మరింత ఆదుకొనేవిధంగా అద్భుత పథకాలు ప్రకటించింది. కూటమి మేనిపెస్టో పేద వర్గాల జీవితాల్లో వెలుగులు నింపనుంది. ప్రధానంగా కూటమి మేనిఫెస్టో పై పేద మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఖర్చులు పెరిగిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లోచంద్రబాబు ప్రకటించిన మేనిపెస్టో తమ కుటుంభ ఖర్చులు తగ్గడానికి దోహద పడతాయి అంటున్నారు. గ్రామాల్లోకూటమి మేనిఫెస్టో గురించి మహిళలు అందులో అంశాల పై చర్చించు కొంటున్నారు. వైసీపీ మేనిఫెస్టో గురించి ప్రజల్లో స్పందన లేదు. అభివృాఎద్ధి చేయలేనని జగన్ చేతులెత్తేశారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గళం... మల్కాజ్‌గిరికి కొండంత బలం : కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపిస్తేనే మల్కాజ్గిరికి బలం చేకూరుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కేటీఆర్ ట్వీట్ చేశారు. పార్లమెంట్లో రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజ్గిరికి బలం చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఏనాడు ఏమీ చేయని, కనీసం ఈ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ నారాపల్లి ఫ్లైఓవర్ని కూడా పూర్తి చేయలేకపోయిన బీజేపీకి ఓటేయాలా? అని నిలదీశారు. లేక గత ఎన్నికల్లో గెలిపించినప్పటికి.. ఒక్కరోజు కూడా లోక్సభలో మల్కాజిగిరి సమస్యల గురించి ప్రస్తావించని కాంగ్రెస్ పార్టీకి మద్దతియ్యాలా..? లేక మల్కాజ్గిరి పార్లమెంట్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ఇప్పుడు ఒక సామాన్య కార్యకర్తకు ఎంపీగా అవకాశమిచ్చిన బీఆర్ఎస్ పార్టీని బలపరచాలా..? మల్కాజ్గిరి ఓటర్లు తేల్చుకోవాల్సిన తరుణం ఇది అని కేటీఆర్ పేర్కొన్నారు. మన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేసి, దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి. తన తల్లి పేరు మీద మధుర చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి 50 వేల మందికి పైగా సేవలందించారు. కేసీఆర్ ఆశీర్వాదంతో మల్కాజ్గిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి అనే ఒక సామాన్య నాయకుడు. రాజకీయంగా సీనియర్ నాయకులైన ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి పోటీకి దిగారు. బీజేపీ నుండి ఈటెల రాజేందర్ ఒక వైపు, కాంగ్రెస్ నుండి పట్నం సునీతా రెడ్డి మరో వైపు.. వీళ్ళు ఇద్దరూ మల్కాజ్గిరికి చేసిందేమీ లేదు.. చేసేదేమి లేదు.



# భయపడొద్దు, పారిపోవద్దు..



దుర్గాపూర్: రాయబరేలి నుంచి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి

- రాహుల్ నామినేషన్‌పై మోదీ స్పందన
- అమేథీలో పోటీకి భయపడే రాయబరేలి వైపు పరుగులు
- అనారోగ్యం పేరుతో పోటీకి దూరంగా సోనియా
- రాజస్థాన్ నుంచి పెద్దల సభకు వచ్చిన అధినేత్రి
- కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ మాటల తూటాలు

స్పందించారు. అమేథీలో పోటీకి బయపడే ఆయన రాయబరేలి వైపు పరిగెత్తుతున్నారని వ్యాఖ్యానించారు."ఎన్నికల్లో పాటీ చేయడానికి ఆ పార్టీ (కాంగ్రెస్) ప్రముఖ నేతలు భయపడుతున్నారని, ఆమె (సోనియాగాంధీ) పోటీకి దూరంగా వెళ్తున్నారని పార్లమెంటులో అప్పుడే చెప్పాను. ఆమె రాజస్థాన్ వెళ్లి అక్కడ నుంచి రాజ్యసభకు వచ్చారు. షెహజాదా (రాహుల్) వయనాడ్ సీటు కోల్పోనున్నారని, వయనాడ్‌లో పోలింగ్ పూర్తి కాగానే, ఆయన మరో సీటు వెతుక్కుంటారని జోస్యం చెప్పాను. అమేథీలో పోటీకి భయపడుతున్నందనే రాయబరేలి పారిపోతున్నారని చెప్పాను. ఎవరూ భయపడవద్దని వాళ్లు (కాంగ్రెస్) చెబుతుంటారు. భయపడ వద్దు, పారిపోవద్దు అని ఇవాళ వారికి నేను చెబుతున్నాను" అని పశ్చిమబెంగాల్ లోని బర్ధమాన్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ మోదీ అన్నారు.అమేథీ, రాయబరేలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎవరు బరిలోకి దిగుతారనే సస్పెన్స్‌కు ఆ ఆపార్టీ శుక్రవారంనాడు తెరదించింది. రాయబరేలి అభ్యర్థిగా రాహుల్‌ను, అమేథి అభ్యర్థిగా గాంధీ కుటుంబం సన్నిహితుడు కిషోరి లాల్ శర్మ పేరును ప్రకటించింది. ఆ వెంటనే రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ వేశారు. సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా సమక్షంలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రాహుల్ నామినేషన్ వేశారు. రాహుల్‌కు చారిత్రాత్మకంగా, భావోద్వేగాల పరంగా అమేథీ కంటే రాయబరేలి సురక్షిత నియోజకవర్గంగా పార్టీ అధిష్ఠానం సుదీర్ఘ మంతనాల అనంతరం తుది నిర్ణయానికి వచ్చింది. సోనియాగాంధీ సైతం ఇటీవల తన ఫేర్‌ఫెల్ మెసేజ్‌లో, సుదీర్ఘ కాలం రాయబరేలి నియోజకవర్గం తనతోనే ఉందని, తన కుటుంబానికి ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. వయోభారం, ఆరోగ్య సమస్యల కారణంగా తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు.

## రాహుల్ గాంధీ పేరుందని పోటీ వద్దంటే ఎలా?

ఒకే రకమైన పేర్లు ఉన్నంతమాత్రాన వారి పోటీ నిలువరించలేం... సుప్రీంకోర్టు



డిల్లీ: ఎన్నికల్లో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు ఒకే స్థానం నుంచి పోటీ చేయకుండా నిషేధం విధించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజకీయ నేతల పేర్లతో ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా పోటీ చేయకుండా తాము ఆపలేమని స్పష్టం చేసింది.

ఒక నియోజకవర్గంలో ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు/డూప్లికేట్ అభ్యర్థులను అనుమతించకుండా ఎన్నికల సంఘానికి ఆదేశాలివ్వాలని కోరుతూ సాబు స్టీఫెన్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, కీలక స్థానాల్లో ఓటర్లను తప్పుదోవ పట్టించేందుకు చాలా కాలంగా ఈ ట్రిక్కులు పాటిస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు. ప్రత్యర్థుల అవకాశాలను దెబ్బకొట్టేందుకు అదే పేరుతో ఉన్న స్వతంత్రులను బరిలోకి దింపుతున్నారని అన్నారు. అభ్యర్థి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటూ కీలకమేనని, అందుకే ఈ సమస్యను పరిష్కరించేలా సమర్థవంతమైన పరిశీలన, తగిన మెకానిజం తీసుకురావాలని అభ్యర్థించారు.

# ఉక్రెయిన్‌పై రష్యా క్లోరోపిక్రిన్ ప్రయోగం?



వాషింగ్టన్: ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని కొనసాగిస్తున్న రష్యాపై అమెరికా తీవ్ర ఆరోపణలు చేసింది. రసాయన ఆయుధాలు వినియోగిస్తున్నట్లు

### యుద్ధంలో పైచేయి సాధించడం కోసం రసాయన ఆయుధాలు రష్యా వాడుతోందని అమెరికా ఆరోపణలు

ఆరోపించింది. యుద్ధ రంగంలో పైచేయి సాధించడం కోసమే ఇదంతా చేస్తోందని తెలిపింది. రష్యా మాత్రం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వాదనలని కొట్టిపారేసింది.

క్లోరోపిక్రిన్ అనే గ్యాస్‌ను రష్యా ఉపయోగిస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. యుద్ధ భూమిలో ఉక్రెయిన్ సైనికులకు ఊపిరాడకుండా చేసి తరిమి కొట్టడమే వారి లక్ష్యమని చెప్పింది. తద్వారా ఉక్రెయిన్‌లో కొరకరాని కొయ్యగా మారిన ప్రాంతాల్లో పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొంది. రష్యా చర్యలు కెమికల్ వెపన్స్ కన్వెన్షన్ కు విరుద్ధమని తెలిపింది. దీనిపై ఆ దేశం కూడా సంతకం చేసినట్లు గుర్తుచేసింది. హేగ్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ క్లోరోపిక్రిన్ వినియోగాన్ని నిషేధించింది.

**ఏంటీ క్లోరోపిక్రిన్?** : క్లోరోపిక్రిన్‌ను సాధారణంగా క్రిమిసంహారకాల్లో వాడతారు. దీన్ని మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఆయుధంగా ఉపయోగించారు. యుద్ధ భూమిలో బలంగా పాతుకుపోయిన సైనికులను గాయపర్చడానికి, ఊపిరాడకుండా చేయడానికి దీన్ని వాడారు. ఈ గ్యాస్ కళ్లల్లో మంట పుట్టిస్తుంది. ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది. ఎక్కువ మొత్తంలో పీల్చుకుంటే వాంతులు, వికారానికి దారితీసి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది.యుద్ధ భూమిలో సొరంగాలు, కందకాల్లో తలదాచుకొని దాడి చేస్తున్న సైనికులపై క్లోరోపిక్రిన్‌ను వాడతారు.

తద్వారా వారు వాటిల్లో నుంచి బయటకు రావడమో లేక పారిపోవాల్సిన పరిస్థితో తలెత్తుతుంది. ఉక్రెయిన్‌లో కొన్ని ప్రాంతాలపై ఆ దేశ సేనలు పట్టువీడడం లేదు.

దీంతో చేసేది లేక రష్యా ఈ వ్యూహాన్ని అనుసరిస్తోందనేది అమెరికా ఆరోపణ. మరోవైపు రష్యా రసాయన ఆయుధ కార్యక్రమానికి కొన్ని కంపెనీలు సహకరిస్తున్నాయని అమెరికా పేర్కొంది. మూడు సంస్థలు, ఇద్దరు వ్యక్తులపై ఆంక్షలు కూడా విధించింది.

### అమిత్ షా మార్ఫింగ్ వీడియో కేసులో

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైకోర్టు శుక్రవారం కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుపై హైకోర్టు స్టే విధించింది. ఈ కేసులో తదుపరి విచారణ చేయవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ నేతలు పిటిషన్ దాఖలు చేశారు. సతీష్ తరఫు న్యాయవాది ఈరోజు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను విచారించిన హైకోర్టు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. కఠిన చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు నిందితులను పోలీసులు నాంపల్లి కోర్టు ఎదుట హాజరుపరిచారు. వీరికి నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.10వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. ప్రతి శుక్రవారం, సోమవారం విచారణకు ఆదేశాలు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పుడు హైకోర్టు తదుపరి విచారణ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో

- కీలకమైన 23 అంశాలకు చోటు
- ముఖ్యమైన హామీల పేరుతో విడుదల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీల పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. మేనిఫెస్టో తెలుగు ప్రతిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.తెలంగాణ ప్రత్యేక మేనిఫెస్టోను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీల పేరుతో మేనిఫెస్టో తెలుగు ప్రతిని రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.రాష్ట్ర అవసరాలు ఆలోచించి మరీ మేనిఫెస్టో తయారు చేశామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. దీని తయారీకి ఎంతో కసరత్తు చేశామని చెప్పారు. తమ పార్టీ నాయకులతోనే కాక వివిధ సంఘాలతో మాట్లాడామని అన్నారు. తెలంగాణ సమాజానికి మేలు చేసే ప్రతి ఒక్క అంశాన్నీ ఇందులో ఉంచామని వివరించారు. మేనిఫెస్టోలో కీలకమైన 23 అంశాలను ఉంచినట్లు, విభజన చట్టంలోని అంశాలను నెరవేర్చేలా దీనిని రూపొందించామని వెల్లడించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు,బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం, రాష్ట్రంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు, రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైను ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు, యువత కోసం వివిధ రకాల యూనివర్సిటీల ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం జాతరకు జాతీయ హోదా, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐటీఐఆర్ ప్రాజెక్టును ప్రారంభిస్తాం అని హామీ ఇచ్చారు. భద్రాచలం వద్ద ఏపీలో విలీనమైన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో కలుపుతాం. 4 సైనిక పాఠశాలలు ఏర్పాటు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు. కేంద్ర నిధులు నేరుగా స్థానిక సంస్థలకు అందేలా చర్యలు. సౌరశక్తి ఉత్పత్తిని ప్రోత్సహిస్తాం సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు. ఏపీలో కలిపిన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు పెంచుతాం.పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీ : పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలో భాగంగా మేనిఫెస్టో తయారుచేశ అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు గడప గడపకూ మేనిఫెస్టోను తీసుకెళ్లాలని శ్రీధర్‌బాబు పిలువునిచ్చారు.అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు : అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు చేశారని రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. ఈ కమిటీలో ఉన్న అందరికీ అభినందనలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదని, ఆ పార్టీ నేతల నినాదాలు చూసి ప్రజలు భయపడుతున్నారని ఆరోపించారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులతో విపక్ష నేతలు ఆందోళనకు గురవుతున్నారని విమర్శించారు. దేశ ప్రజలకు న్యాయం జరగాలనే రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. దేశం బాగుండాలంటే రాహుల్ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారని దీపాదాస్ మున్షీ వెల్లడించారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం జరిగేలా మేనిఫెస్టో ఉందని కాంగ్రెస్ నేత అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. ఇప్పటివరకు ఐదు గ్యారంటీలు అమలు చేశామని ఆయన చెప్పారు. రాష్ట్రానికి అన్నిరకాలుగా మేలు చేసేలా మేనిఫెస్టో ఉందని అజారుద్దీన్ తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు లబ్ధి జరిగేలా దీనిని తయారు చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మరో 8 రోజులపాటు కష్టపడి ప్రచారం చేయాలన్నారు. ఈ మేనిఫెస్టో రాష్ట్రానికి బంగారు భవిష్యత్‌ను ఇస్తుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. దీనిని ప్రతి గడప దగ్గరికీ తీసుకెళ్లాలని నేతలు పిలుపినిచ్చారు.

### బండి సంజయ్ ఫేక్ వీడియో, ఫేక్ కాల్ రికార్డింగ్ సృష్టి

## కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ ఎంపీ, కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్ ఫేక్ వీడియోను సృష్టించారనే ఆరోపణలపై కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదయింది. సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డులు సృష్టించి తన సోషల్ మీడియాఖాతాలో దుష్ప్రచారం చేశారంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు బీజేపీ నేత మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. బీజేపీ నేతల ఫిర్యాదుపై స్పందించిన కరీంనగర్ టూటౌన్ పోలీసులు కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అమిత్ షా ఫేక్ వీడియో కలకలం రేపుతోంది. దీనికి సంబంధించి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. తెలంగాణలోను ఆరుగురు కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జులను అరెస్ట్ చేశారు. వారికి ఈరోజు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# తెలంగాణపై బిజేపిది సవతి తల్లి ప్రేమ



ధర్మపురి: రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోకసభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు.భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని

- రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు
- పాలమూరు రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి
- రంగారెడ్డి జిల్లాకు ఇచ్చిన ఐటీఐఆర్ కారిడార్ రద్దు
- ధర్మపురిలో కాంగ్రెస్ భారీ జన జాతర సభ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు.నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు.

కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం

- పట్టు కోసం పగడ్బందీ వ్యూహరచన
- మెజార్టీ స్థానాల కోసం అధిష్టాన వర్గం దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు మలుపులు తిరుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది రోజులుగా ఓటర్ల నాడి మారుతుండడంతో కాంగ్రెస్ పార్టీ మరింత శ్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చాలా చోట్ల సునాయాసంగా గెలుస్తారనుకున్న లోకసభ స్థానాలు సైతం గట్టి పోటీని ఇస్తుండడంతో రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పలు స్థానాల్లో త్రిముఖ పోటీ ఎదుర్కొనాల్సి వస్తున్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 15 లోకసభ స్థానాలు కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ముందుకు వెళ్తుంది. కాని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ప్రస్తుతం మారుతున్నరాజకీయ పరిణామాలతో మరింత శ్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నట్లు పార్టీ అంచనా వేస్తోంది. మాలమాదిగలకు టికెట్ల కేటాయింపులో సమన్యాయం పాటించకపోవడం, బీఆర్ఎస్, బీజేపీ ముందు నుంచి విస్తృతంగా ప్రచారం చేస్తుండడం కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలకు అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించడ లాంటివి కాంగ్రెస్కు కొంత కలిసిరాని అంశాలుగా చెప్పవచ్చు.మార్చిలో నిర్వహించిన సర్వేలో అభ్యర్థులతో సంబంధం లేకుండానే 12 లోకసభ స్థానాలల్లో కాంగ్రెస్ విజయానికి అవకాశాలు ఉన్నట్లు వెల్లడైంది. కాని గడిచిన పది రోజులుగా క్షేత్రస్థాయిలో ఓటర్ల నాడి మారుతున్నట్లు అంచనా వేస్తున్నపార్టీ దానిని అధికమించేందుకు సత్వర చర్యలు చేపడుతోంది. పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఆశించిన స్థాయిలో ప్రచారం చేయడం లేదని భావిస్తున్నరాష్ట్ర నాయకత్వం ఆలాంటి నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది. నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆదిలాబాద్, కరీంనగర్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాల్లో బీజేపీకి సానుకూలంగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ స్థానం ఎంఐఎంకు వదిలి పెడితే మిగిలిన చేవెళ్ల, జహీరాబాద్, మెదక్ నియోజకవర్గాలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య త్రిముఖ పోట ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి పట్టు లేకపోవడంతో చేరికలను ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేసుకునే దిశలో చొరవ చూపుతోంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో మార్పు కనిపించలేదన్న ఆందోళన పార్టీలో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల లోకసభ స్థానాలపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను దీటుగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మరింత శ్రమించాల్సి వస్తోంది. అదేవిధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు దానం నాగేందర్‌ను బరిలోదించినప్పటికీ ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మారతారని విస్తృతంగా ప్రచారం జరగడం ఆశించిన స్థాయిలో ప్రచారం జరగడం లేదన్నభావనతో వెనుకబడి ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి సిట్టింగ్ ఎంపీ అయినప్పటికీ బీజేపీ నుంచి విశ్వేశ్వర రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి కాంగ్రెస్ పార్టీ మరింత శ్రమించాల్సి వస్తోంది.సాధారణంగానే ఇక్కడ ఉన్నత వర్గాలు ఓట్లు వేసే శాతం చాలా తక్కువ ఉంటున్నందున మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఓట్లపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఏయే ప్రాంతాల్లో ఏయే సామాజిక వర్గాల ప్రజలు ఉన్నారు వారిని పార్టీ వైపు తిప్పుకోడానికి ఉన్న అవకాశాలపై కూడా ఆరా తీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను కూడా గడపగడపకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ఇప్పటికే పార్టీ మిత్రులతో సమావేశమైన ముఖ్యమంత్రి మరియు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరో వారం రోజుల్లో అనుసరించాల్సిన కార్యాచరణ పై ప్రత్యేక కసరత్తు ప్రారంభించారు. ఇందుకు సంబంధించి బహుముఖ వ్యూహాలకు ముఖ్యమంత్రి తెరలేపే అవకాశాలు ఉన్నట్టు భావిస్తున్నారు.

# అమేథీలో ప్రియాంక పోటీలో లేనట్టే...

- రాయ్‌బరేలీ నుంచి రాహుల్ పోటీ
- ఇక అంతటా ర్యాపిడ్ ఫైర్ ప్రచారాలే..!

అమేథీ... గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారన్న ఉత్కంఠకు కాంగ్రెస్ తెరదించింది. అమేఠీ పోటీ నుంచి గాంధీలు దూరం జరగ్గా.. రాయ్‌బరేలీ నుంచి మాత్రం రాహుల్ సిద్ధమయ్యారు. ఇక్కడివరకు ఎలాఉన్నా.. ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నారనే వార్తలు వచ్చినప్పటికీ, ఈ ఎన్నికల బరిలో ఆమె నిలవలేదు. ఇందుకు కారణాలు ఏమై ఉండవచ్చన్న అంశంపై చర్చ నడుస్తోన్న క్రమంలో ఆ పార్టీ స్పందించింది. భవిష్యత్తులో ఆమె పోటీ చేస్తారని పేర్కొంది.మూడు దశాబ్దాలపాటు ప్రాతినిధ్యం వహించిన అమేఠీ లోక్‌సభ స్థానంలో 2019 ఎన్నికల్లో గాంధీ కుటుంబానికి చుక్కెదురైంది. స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓటమి చెందడంతో ఆ సీటు వారి చేజారి పోయినట్లయ్యింది. అది గాంధీ కుటుంబ సీటు కాదని.. అందుకే రాహుల్ రాయ్‌బరేలీకి మారిపోయినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. దీనికితోడు వయనాడ్‌తో సహా రాయ్‌బరేలీల్లో గెలిస్తే.. ఆ కుటుంబానికి రాయ్‌బరేలీతో అనుబంధమున్న కారణంగా కేరళ సీటు తేలికగా వదులుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. అయితే, అమేఠీలో స్మృతి చేతిలో మళ్లీ ఓటమి తప్పదనే భయంతోనే రాయ్‌బరేలీకి మారినట్లు ప్రత్యర్థి పార్టీ ఆరోపిస్తోంది. ఓవైపు భాజపా శరవేగంగా ప్రజల్లోకి వెళుతుండగా.. కాంగ్రెస్ ఇప్పుడే అభ్యర్థిని ఖరారు చేసింది. ఇది ఎక్కడో కాదు.. ఆ పార్టీ ఒకప్పుడు కంచుకోటగా భావించిన అమేఠీ లో ఈ పరిస్థితి నెలకొంది. ఈ విషయం కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి స్పష్టంగా తెలుసు. అందుకే కిశోరీలాల్ శర్మ అభ్యర్థిత్వాన్ని ఫైనల్ చేసింది. నేడు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇక ప్రచారమే మిగిలిఉంది.భాజపా ఇక్కడ స్మృతిఇరానీ అభ్యర్థిత్వాన్ని చాలా ముందుగానే ఖరారు చేసింది. దీంతో ఆమె శరవేగంగా తన ప్రచారాన్ని మొదలుపెట్టారు. నేటితో ఆమె నియోజకవర్గంలో




దాదావు 200 కార్యక్రమాలను పూర్తి చేసినట్లవు తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ప్రచార గడువు ముగిసేసరికి వీటి సంఖ్య 400కు చేరుకోవాలనే లక్ష్యంతో ఆమె పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఈ లెక్కన స్మృతిఇరానీ నెల రోజుల వ్యవధిలో నియోజకవర్గం మొత్తంలో రెండుసార్లు పర్యటించినట్లు అవుతుంది. గత ఐదేళ్లుగా ఆమె నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ స్థానికురాలు అనే ఇమేజీని సంపాదించుకోవడం అదనపు బలంగా మారనుంది. ఈనేపథ్యంలో అమేఠీలో కేఎల్ శర్మతో కలిసి ప్రచారాల్లో పాల్గొనే అవకాశం ఉంది. పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ప్రకటన కూడా దీనికి అనుగుణంగానే ఉంది. ఇక్కడి నుంచి రెండోసారి ఓడిపోతే పార్టీ వుంజుకోవడం కష్టమవుతుందని నేతలకు బాగా తెలుసు. ఈనేపథ్యంలో అమేఠీ సుడిగాలి ప్రచారాలకు వేదిక కానుంది.

### 6, 8 తేదీల్లో ఏపీలో

## ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం

షెడ్యూల్ ఖరారు - నాలుగు చోట్ల ప్రధాని పర్యటన



విజయవాడ: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటన ఖరారైంది. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 6, 8 తేదీల్లో నాలుగుచోట్ల ప్రధాని పర్యటన ఉంటుందని కూటమి నేతలు తెలిపారు. విజయవాడలోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, జనసేన అధికార ప్రతినిధి గౌతం మాట్లాడారు. 6వ తేదీ ఉదయం రాజమహేంద్రవరం, సాయంత్రం అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కశింకోట మండలం ఊగినిపాలెం వద్ద, 8వ తేదీ ఉదయం రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పీలేరు మండలం కలికిరి వద్ద బహిరంగసభలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని పాల్గొంటారని తెలిపారు. ఎనిమిదో తేదీ సాయంత్రం 5గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం నుంచి బెంజి సర్కిల్ వరకు రోడ్‌షోలో ప్రధాని పాల్గొంటారని వివరించారు.

# ప్రతిష్ఠాత్మకంగా మారిన అనకాపల్లి పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల పోటీ

## అనకాపల్లిలో బెల్లం తీపి ఎవరిదో?

### అన్నిస్థానాలలో నువ్వా నేనా? పోటీలే

## పెందుర్తి చరిత్రలో ఈసారి విచిత్ర పోటీ


పంచకర్ల రమేష్ బాబు


అదీప్ రాజ్

ఇక్కడ ఒకసారి గెలిచినవారు రెండోసారి గెలిచిన పరిస్థితి ఇప్పటివరకు లేదు. నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ నుండి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలోకి దిగగా పెందుర్తికి ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీకి చెందిన అన్నం రెడ్డి అదీప్ రాజ్ కూడా పోటీలో నిలిచారు .పెందుర్తి చరిత్రలోనే ఒకసారి గెలిచిన అభ్యర్థి రెండోసారి గెలవరని అపవాది ఉన్నప్పటికీ ఈసారి మాత్రం ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారింది .అధికార వైసీపీకి వైసిపి కి చెందిన ఎమ్మెల్యే అదీప్ రాజ్ పై అనేక అవినీతి ఆరోపణలు, భూకబ్జాలు ,నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని అపవాది ఉండగా ,మరోవైపు వలసవాదిగా నియోజకవర్గాలు మార్చిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కూడా ప్రజలు ఆదరిస్తారా అనే అనుమానాలు ఇక్కడ కలుగుతున్నాయి. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే టికెట్ ఆశించిన బండారు సత్యనారాయణమూర్తి పెందుర్తి పోటీ నుండి తప్పించి మాడుగుల నియోజకవర్గానికి పంపడంతో తెలుగు దేశానికి చెందిన బండారు వర్గము, బిజెపి పార్టీకి చెందిన నాయకులు, జనసేన పార్టీ నాయకులు పంచకర్లకు సహకరించేందుకు సిద్ధమయ్యారు. అధికార వైసిపి కి చెందిన ఎమ్మెల్యే అదీప్ రాజ్ ను పార్టీలోనే పలువురు కింద స్థాయి నాయకులు వ్యతిరేకించి ప్రతిపక్ష పార్టీలో చేరడంతో అదీప్ రాజు గెలుపుపై ధీమా లేకుండా పోయింది. పెందుర్తి నియోజకవర్గం లో బలమైన మరో నేత పరవాడ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని ఒకానొక దశలో వైసీపీ నుండి పెందుర్తి ఎమ్మెల్యే బరిలో నుంచి దించడానికి వైసీపీ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆలోచించగా ఆయన మాత్రం ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో ఉంటూ బలమైన నాయకునిగా ఎదిగారు .అయితే గండి బాబ్జి తెలుగుదేశం పార్టీ వీడనని అంటూ ఆ పార్టీలోనే ఉండిపోవడంతో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేకపోవడంతో విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమించినప్పటికీ పెందుర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కొనసాగుతున్న బండారును మాడుగులకు పంపడంతో పెందుర్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కూడా నియమించడంతో నియోజకవర్గంలో గండి బాబ్జి వర్గం పంచకర్లకు మద్దతు తెలపడంతో బలాబలాలుమారాయి. వైసీపీకి చెందిన అదీప్ మాత్రం తమ పార్టీ గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే తమ ఓటు బ్యాంకు అని అంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు .వైసిపి నాయకులు అధికార భలం తోను కూటమి అభ్యర్థి ప్రజా బలంతోను అన్నదానికి సాక్ష్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొన్న బహిరంగ సభ ఉదాహరణగా మారింది .అయితే ఎన్నికల నాటికి కూటమి అభ్యర్థి, అధికార పార్టీ అభ్యర్థి మధ్య అనేక మార్పులు చేసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పెందుర్తి మాత్రం ఈసారి కూటమి అభ్యర్థి విజయమని ధంకా కొట్టి పలువురు చెబుతున్నారు

## రసవత్తరంగా మారిన బెల్లంపల్లి అనకాపల్లి ఎంపీ అభ్యర్థుల మధ్య పోటీ




దేశంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ఒకవైపు రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గా పనిచేసిన వ్యక్తి మరోవైపు అనకాపల్లి పార్లమెంటు బరిలో నిలిచారు.ప్రశాంతమైన వాతావరణంలో బెల్లంకు ప్రసిద్ధి చెందిన అనకాపల్లి ఈసారి పార్లమెంటుకు విచిత్ర పరిస్థితి లో కూటమి అభ్యర్థిగా బిజెపికి చెందిన సీఎం రమేష్ పోటీలో నిలబడగా అధికార వైసీపీకి చెందిన డిప్యూటీ సీఎం మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కాగా అనకాపల్లిలో హంగు ఆర్భాటం అత్యధిక నగదు ఖర్చు ,సోషల్ మీడియా అండతో బిజెపికి చెందిన సీఎం రమేష్ ప్రచారంలో దూసుకుపోతుండగా వైసీపీ అభ్యర్థి బూడు ముత్యాల నాయుడు మాత్రం ఇంటిపోరుతో మాడుగుల నియోజకవర్గానికి పరిమితమయ్యారు. అనకాపల్లి పార్లమెంటు స్థానం పరిధిలో ఆరు అసెంబ్లీ స్థానాలు పూర్తిస్థాయిలోనూ ఒక అసెంబ్లీ స్థానం( పెందుర్తి) అనకాపల్లి జిల్లాలో రెండు మండలాలు, విశాఖపట్నం జిల్లాలో రెండు మండలాలుగా విస్తరించి ఉంది. అనకాపల్లి పార్లమెంటు చరిత్రలో వలస అభ్యర్థులకు ఇక్కడ ప్రజలు ఎప్పుడూ కూడా అందలం ఎక్కించలేదు ఇక్కడ ఉండి వ్యాపారాలు చేసుకుంటున్న చెందిన వారిని, స్థానికులను మాత్రమే ఇప్పటివరకు పార్లమెంటు స్థానానికి ఎంపీగా గెలిపించిన ఘనత ఇక్కడి వారిది. ఈసారి మాత్రం బలమైన అభ్యర్థిగా కూటమి తెలుగుదేశం బిజెపి జనసేన అభ్యర్థిగా సీఎం రమేష్ పార్లమెంట్ ఎన్నికల పరిధిలో నిలిచి ఇప్పటికే కేంద్ర మంత్రులను సాక్షాత్తు ప్రధానమంత్రిని అనకాపల్లి నియోజకవర్గంలో బహిరంగ సభల ద్వారా ప్రజలను ఆకట్టుకునేందుకు పనిచేస్తుండగా వైసిపి అభ్యర్థి బూ డి ముత్యాల నాయుడు మాత్రం ముఖ్యమంత్రి జగన్ పర్యటన తర్వాత మాడుగుల నియోజకవర్గానికి పరిమితమయ్యారు. అయితే వైసిపి మాత్రం తమ పార్టీ సంక్షేమ పథకాలు తమను మరో మారు గెలిపిస్తాయని అంటూ ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థులు ఎంపీ అభ్యర్థి గుర్తు ఫ్యాన్ ఒక్కటే కావడంతో వైసిపి తరపున పోటీ చేస్తున్న ముత్యాలనాయుడు తరుపున కూడా ఎమ్మెల్యే అభ్యర్థులే ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల రోజు అసెంబ్లీ పార్లమెంటుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు .మరోవైపు బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ అనేక కుల సంఘాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై వారి మద్దతు కూడగడుతూ మరోవైపు అనకాపల్లి జిల్లాలో బిజెపి క్యాడర్ను విస్తృత పరుస్తున్నారు. వైసిపి క్యాడర్ మాత్రం కేవలం ఎమ్మెల్యేలతోనే కార్యక్రమాలు నడుపుతున్నారు .ఎంపీ అభ్యర్థి ముత్యాల నాయుడు ఎన్నికల దగ్గర పడుతున్న పూర్తి స్థాయిలో నియోజకవర్గంలో ఇప్పటివరకు పర్యటించిన దాఖలాలు కనిపించడం లేదు . అనకాపల్లి నియోజకవర్గంలో మాత్రం ఓటరు తీర్పు చెప్పడానికి సిద్ధమవుతున్నారు అధికార వైసీపీకి అనుకూలమా ప్రతిపక్ష పార్టీలు కూటమి బిజెపి అభ్యర్థికి అనుకూలమా అనే విషయం పోలింగ్ జరిగే వరకు కూడా తేలని పరిస్థితి ఇక్కడే నెలకొంది

## పాయకరావుపేటలో పట్టాభిషేకం ఎవరికి?


వంగలపూడి అనిత


కంబాల జోగులు

పాయకరావుపేట నియోజకవర్గంలో హోరా హోరి పోరు కొనసాగుతోంది .వైఎస్ఆర్సిపి నుండి రాజాం సెట్టింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులు పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవగా పాయకరావుపేటలోని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు అనకాపల్లి జిల్లాలో ఎస్సీ కేటగిరీకి నియోజకవర్గంలో రిజర్వ్ చేయబడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీకి చెందిన గొల్ల బాబురావు ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం పాయకరావుపేట నియోజకవర్గంలో అతనిపై వైయస్సార్సీపీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత ఉండడంతో ఎన్నికల ప్రచారంలో అతను దూరంగా ఉన్నాడు. రాజం ఎమ్మెల్యేగా ఉంటూ వైసిపి అభ్యర్థిగా వచ్చిన కంబాల జోగులకు వైసీపీ క్యాడర్ పూర్తిస్థాయిలో మద్దతు తెలపనప్పటికిని వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు జగన్ పై ఉన్న అభిమానం ప్రజల నుండి తనకు ఓట్ల రూపంలో కలిసి రానుందని అభిప్రాయపడుతూ వైసిపి కి చెందిన కొద్దిమంది నాయకులు తోనే కంబాల జోకులు తర ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు ఉమ్మడి కూటమి అభ్యర్థిగా (తెలుగుదేశం, జనసేన, బిజెపి ) అనిత తన ప్రచారాన్ని హంగు ఆర్భాటాలతో చేస్తున్నారు. మూడు పార్టీల నాయకులు తనతో కలిసి పని చేస్తున్నారని విజయం తనదే అని ఆనందంలో ఉన్నారు .అయితే జనసేన పార్టీ, బిజెపి అనితకు మద్దతు ఇవ్వడానికి బయటకు చెబుతున్న లోపల మార్పులు జరిగే అవకాశం ఉందని ఇక్కడ మాటలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం క్యాడర్లో కొందరు నాయకులు గతంలో వ్యతిరేకించి పార్టీలోనే కొనసాగుతూ ఉండటంతో వారి తీరు పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో క్రాస్ ఓటింగ్ జరిగినట్లయితే వైయస్సార్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కంబాల జోగులకే విజయం లభించే అవకాశాలు ఉన్నాయి. కూటమి నాయకులు మనస్ఫూర్తిగా తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రజలలో ప్రచారానికే కాకుండా ఓట్లు వేయించే బాధ్యత కూడా తీసుకున్నట్లయితే ఇక్కడ అనిత గెలవడం చాలా సులువుగా మారిందని మారుతుందని విశ్లేషకులు అంటున్నారు

## అనకాపల్లి ఇరు పార్టీలకు ప్రెస్టేజ్


కొణతాల రామకృష్ణ


మనసాల భరత్ కుమార్

అనకాపల్లి శాసనసభ నియోజకవర్గంలో విచిత్ర పోటీ నెలకొంది .రాజకీయాలలో ఉద్దండుడు మాజీ మంత్రి రామకృష్ణ జనసేన పార్టీ నుండి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవగా అధికార వైఎస్ఆర్సిపి పార్టీ నుండి విద్యావేత్త యువకుడు సాఫ్ట్వేర్ కంపెనీల అధినేత మనసాల భరత్ కుమార్ ఎన్నికల బరిలో నిలిచారు. రాజకీయంగా అనకాపల్లి నియోజకవర్గం అత్యంత ప్రతిష్టాత్మకంగా మారినప్పటికిని అధికార ప్రతిపక్ష పార్టీల బలాబలాలు నువ్వంటే నువ్వనే స్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తమను ఎన్నికల బరిలో గెలిపిస్తాయని వైఎస్ఆర్సిపి నుండి భరత్ కుమార్ అనుకుంటూ తన ప్రచారాన్ని కొనసాగిస్తుండగా రాజకీయ ఉద్దండగా పేరుందిన కొణతాల రామకృష్ణ వెంట తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కలిసి రావడంతో తను విజయానికి ఢోకాలేదని అంటూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి కొణతాలకు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ బలమైన శక్తిగా మారడంతో కూటమి అభ్యర్థి తనదే విజంగా భావిస్తున్నారు .సీఎం రమేష్ తన విజయానికి సోషల్ మీడియాను, కుల పెద్దలను ఆశ్రయించి ఇప్పటికే అనేక రకాలుగా వారితో సమావేశమై కూటమి అభ్యర్థుల గెలుపు గెలుపే ప్రాధాన్యంగా ఎన్నికల బరిలో ముందుకు దూసుకు వెళ్తున్నారు .వైఎస్ఆర్సిపి అభ్యర్థి మనసాల భరత్ వెనుక యూత్ తోనే అధికార పార్టీ భలంతో ఎన్నికల బరిలో ముందుకు వెళ్తున్నారు .అధికారపక్షం యొక్క సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఓటు వేస్తే వైసిపి విజయం ఆపే అవకాశాలు ఇక్కడ లేవు. అయితే విద్యావంతులు మేధావులు ప్రభుత్వాన్ని మార్చుదాం అనుకుంటే కూటమి అభ్యర్థి కొణతాలకు మద్దతు ఇచ్చే అవకాశం ఉండడంతో గెలుపు సునాయాసంగా ఉండే అవకాశం ఇక్కడ నెలకొంది. కొణతాల వెంట ఉన్న క్యాడర్ అంతా కూడా కలిసికట్టుగా పనిచేస్తే కొణతాల విజయాన్ని ఆపే పరిస్థితి ఇక్కడ లేదు. ఎన్నికల సమయంలో కొణతాలకు దెబ్బ కొట్టి భరత్ కు సహకరిస్తే మాత్రం భరత్ గెలుపుకు అడ్డే లేని పరిస్థితి ఇక్కడ నెలకొంది


## నర్సీపట్నంలో హోరాహోరీ


అయ్యన్నపాత్రుడు


ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం వైసీపీ పార్టీల తరఫున పోటీ లో ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు వైసీపీ పార్టీ తరఫున పెట్ల ఉమాశంకర్ గణేష్ హోరా హోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 2019వ సంవత్సరం ముందు వరకు నర్సీపట్నం నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా విజయం సాధిస్తున్న తరుణంలో పెట్ల ఉమా శంకర్ గణేష్ చేతిలో అయ్యన్నపాత్రుడు వాటమి చవిచూశారు. వైసిపి పార్టీ తరఫున 2019 ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో పెట్ల ఉమాశంకర్ గణేష్ ఘనవిజయం సాధించారు 2024 సంవత్సరంలో వీరిద్దరూ మరల పోటీలో హోరా హోరీగా తలపడుతున్నారు ఉన్నారు. విశ్లేషకులు ప్రముఖులు ఎవరు గెలుస్తారో చెప్పలేని పరిస్థితి నర్సీపట్నంలో ఏర్పడింది. నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పదో సారి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అయ్యన్నపాత్రుడు విజయం కోసం ఆయన ఇద్దరు కుమారులు విజయ్ బాబు రాజేష్ బాబు అయ్యన్న సతీమణి పద్మావతి విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిపించాలని తపిస్తున్నారు. 67 సంవత్సరాల వయసున్న అయ్యన్నపాత్రుడు, ఇవే తనకు చివరి ఎన్నికలని, మరో సారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ఓటర్లను కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రచారంలో వైసిపి వైఫల్యాలు సైకో పాలన అంటూ విమర్శిస్తూ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా దోపిడీ చేశారని విమర్శిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు....... పెట్ల ఉమాశంకర్ గణేష్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. గణేష్ భార్య కళావతి తమ్ముడు సినీ హీరో సాయిరాం శంకర్ తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గణేష్ మంచి వ్యక్తిని పిలిస్తే పలకరించే సౌమ్యుడు అని వివరిస్తూ గణేష్ కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిందని మరలా గెలిపిస్తే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తామని కులాలు, మతాలు ప్రాంతాలు చూడకుండా అందరిని సమానంగా చూసే ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో రోడ్లు మెడికల్ కళాశాల. అందరికీ ఇంటి స్థలాలు ఇల్లు మంజూరు చేశామని అరి లోవ రోడ్డు. మెయిన్ రోడ్డు విస్తరణ. వెంకటేశ్వర స్వామి కోవెల నుండి పెద్ద బొడ్డు పిల్ల వరకు రోడ్డు విస్తరణ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నియోజకవర్గంలో సచివాలయాలు. రైతు భరోసా కేంద్రాలు నాడు నేడు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని. అనారోగ్యం తోఆసుపత్రిలో వైద్య సేవలు పొందిన వందలాది మదికి. కోట్లాది రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని. అభివృద్ధి అంటే వైసిపి పార్టీ వైసిపి ప్రభుత్వం అని జగన్మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి చూసి ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని తనదైన శైలిలో హోరాహూరిగా ప్రచారం నిర్వహిస్తున్నారు .ప్రత్యర్థులను తన వైపున తిప్పుకొని బలాన్ని పెంచుకున్నారు . నర్సీపట్నం నియోజకవర్గంలో హోరాహోరగా తలపడుతున్న అయ్యన్నపాత్రుడు. ఉమాశంకర్ గణేష్ ఎవరు గెలుస్తారో మరికొద్ది రోజులు వేచి చూడాలి మరి...

## ఎలమంచిలి ఎవరిదో?


సుందరపు విజయ్ కుమార్


రమణమూర్తి రాజు

ఎలమంచిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా మరో వారు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు ఎన్నికల బరిలో నిలవగా ఉమ్మడి కూటమి అభ్యర్థిగా (జనసేన తెలుగుదేశం బిజెపి )సుందరపు విజయ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నప్పటికీని రాజుల ప్రాతినిధ్యం కూడా ప్రధానంగా ఇక్కడ ఉంది .నియోజకవర్గంలో పలు పరిశ్రమలు ఉన్నప్పటికీ ఆ పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించడంలో అధికార వైఎస్ఆర్సిపి నాయకులు స్వలాభం చూసుకున్నారని ఆరోపణలు ఇక్కడ ఉన్నాయి .అలాగే వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే పలువురు భూకబ్జాదారులు, ప్రభుత్వ భూములు ఆక్రమణదారులకు పూర్తి సహాయ సహకారాలు అందించారని ప్రజలలో మాటలు వినిపిస్తున్నాయి .అయితే రాజకీయ చతురత కలిగిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి కన్నబాబురాజు గతంలో మాదిరిగానే కొనసాగిస్తూ ఈ ఎన్నికల్లో గెలుపొందడానికి అన్ని రకాల పనులను చేస్తూ గ్రామాల్లో ప్రచారాన్ని ముందరం చేశారు .మరోవైపు జనసేన పార్టీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ తనకు ప్రజా మద్దతు ఉందని ఎమ్మెల్యే కన్నబాబు రాజు పై వ్యతిరేకతే తనకు ఓట్ల రూపంలో లభిస్తుందని ఆశతో తానే ఎమ్మెల్యే అని అంటూ హడావుడి చేస్తున్నారు. కాపు సామాజిక వర్గం అంతా తనవెంటే ఉందని వారి ఓట్లు అన్ని తనివే అంటూ తానే గెలుస్తానని ఆనందపడుతున్నారు .అయితే ఎలమంచి నియోజక వర్గంలో కన్నబాబు రాజు కూడా బలమైన ప్రత్యర్థిగా మారి మరో మారు ఎలమంచిలి ఎమ్మెల్యేగా గెలుపొందటానికి తన పనులు తాను చేసుకోబోతున్నారు. కూటమి అభ్యర్థి విజయ్ కుమార్ తమ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ చేస్తున్న కార్యక్రమాలు నియోజకవర్గంలో నాయకులను ఏకధాటిపై తీసుకురావడానికి ఉన్న ప్రయత్నాలు తో సీఎం రమేష్ తో పాటు తనకు కూడా ప్రజలు ఓటు వేస్తారని అంటూ ముందుకు సాగుతున్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి కే మరోమారు ఆధిపత్యం వస్తుందని విషయాన్ని ప్రజలు చెప్తున్నారు. బలమైన సామాజిక వర్గం గవరలు వైఎస్ఆర్సిపి అభ్యర్థికే మద్దతు తెలుపుతున్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో మంచిపట్టు ఉన్న ఆడారి తులసి రావు కుటుంబం ఈసారి వైఎస్ఆర్సిపి అభ్యర్థి కన్నబాబు రాజుకి మద్దతు తెలపడంతో వారి తరఫున కూడా ఓట్లు పడనున్నాయి .ఇక్కడ వైఎస్ఆర్సిపి అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కేవలం వైఎస్ఆర్సిపి అభ్యర్థి కన్నబాబు రాజు పై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో వ్యక్తమైతేనే జనసేన అభ్యర్థి విజయ్ కుమార్ గెలిచే అవకాశాలు ఇక్కడ ఉన్నాయి

## చోడవరంలో పోరులో టిడిపికే చోటు


కరణం ధర్మశ్రీ


కెఎస్ఎన్ఎస్ఎన్ రాజు

అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం లో టిడిపి, వైసిపి పార్టీల మధ్య హోరాహోరీగా పోరు సాగుతుంది. కూటమి తరఫున టిడిపి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు పోటీలో ఉండగా, వైసీపీ తరఫున ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తలపడుతున్నారు. 2009లో 900 ఓట్లు 2014 లో 12వందల ఓట్లు తో రెండు సార్లు స్వల్ప మెజార్టీతో టిడిపి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు విజయం సాధించగా,2019 ఎన్నికలలో వైసీపీ ప్రభంజనంతో కరణం ధర్మశ్రీ 28 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. 2024 ఎన్నికలకు ఇరు పార్టీలు పాత వారికే టికెట్లు కేటాయించడం తో పోటీ రసవత్తరంగా మారింది. టిడిపి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు తన హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, చోడవరం టౌను ,బెల్ట్ ఏరియా మెజారిటీ ప్రజలు ఈసారి రాజుకు మద్దతుగా నిలవడం, అవినీతి ఆరోపణలు లేని వ్యక్తిగా మంచి పేరు టిడిపికి కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఇంటింటికి సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ చరిష్మా, సొంత సామాజిక వర్గం మద్దతుతో మరొక అవకాశం లభిస్తుందని భావిస్తున్నారు. అయితే ప్రధాన రహదారి విస్తరణ చేపట్టకపోవడం , అవినీతి ఆరోపణలు, సొంత క్యాడర్లో అసంతృప్తి ధర్మ శ్రీ విజయానికి తీవ్ర అవరోధంగా మారబోతుందని చెప్పవచ్చు. వైసిపి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ప్రచారంలో చాలా వరకు వెనకబడి ఉండడం, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ రాజకీయ ,ఆర్థికపరంగా బలమైన నేత కావడం, ప్రచారంలో దూసుకు పోతుండడం తో టిడిపి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజుకు కలిసి వచ్చే అంశాలుగా చెప్పవచ్చు. ఇరు పార్టీల మధ్య పోటీ హోరహోరి గా సాగుతున్నప్పటికీ స్వల్ప మెజార్టీతోనైనా టిడిపి విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## మాడుగుల బండారు పరమయ్యేనా?


బూడి అనురాధ


బండారు సత్యనారాయణమూర్తి

అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజకవర్గం ఈసారి ఇరు పార్టీలకు ప్రెస్టేజ్ గా మారింది. నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఉంటుండగా ఆయనను అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పంపిన వైసీపీ అధిష్టానం బూడి కుమార్తె కె కోటపాడు జడ్పిటిసి అనురాధను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీలో మొదట పైలా ప్రసాద్ కు సీటు ఇచ్చిన అధిష్టానం చివరి నిమిషంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ని మాడుగుల తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ టికెట్ను కేటాయించారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం బూడీ ముత్యాల నాయుడు కుమారుడు రవికుమార్ కు సీటు ఇవ్వకుండా కుమార్తె కు ఇవ్వడంతో బుడి కుమారుడు ఎదురు తిరిగి ఇండిపెండెంట్ గా ఎన్నికల బరిలో నిలిచారు. తెలుగుదేశం పార్టీలో మూడు వర్గాలుగా మారిన నాయకులు చివరకు ఒకటిగా మారి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి మద్దతు తెలుపుతుండగా మాడుగుల నియోజకవర్గంలో అత్యంత అభివృద్ధి పనులు చేపట్టి సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటికే తీసుకువెళ్లి న వైసీపీ పార్టీ తరఫున అనురాధ పోటీలో గెలిచారు . బుడి ముత్యాల నాయుడు కుమారుడు రవికుమార్ మాత్రం ఎన్నికల బరిలో ఉన్న వైసిపి ఓట్లనే చీల్చుతారని ప్రజలు అనుకుంటున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బుడి ముత్యాల నాయుడు ను అనకాపల్లి పార్లమెంటు స్థానానికి ఎంపీ అభ్యర్థిగా వైసీపీ తరఫున నిలబెట్టినప్పటికీ మాడుగులలో తన కుమార్తె అనురాధ గెలుపుకు బూడి సర్వశక్తులు వడ్డీ గెలిపించడానికి తన ప్రయత్నాలను తాను చేసుకుంటున్నారు .మరోవైపు తెలుగుదేశం పార్టీ నాయకులు మాడుగుల స్థానం తమదే అని అంటూ ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ మాత్రం అధికార పార్టీ అభ్యర్థిగా లేక కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థిగా అనేది మాత్రం ప్రజల నిర్ణయించడంలో విచిత్ర పరిస్థితులు నెలకుంటాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మాడుగుల నియోజకవర్గం మాత్రం వైసీపీదా టిడిపిదా తేలేందుకు ఇక్కడ కూడా ఓటింగ్ వరకుఆగల్సిందే



# సురేష్ రైనా ఇంట్లో పెను విషాదం

భారత క్రికెట్ జట్టు మాజీ ఆల్రౌండర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ సురేష్ రైనా ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన కజిన్ సౌరభ్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో సౌరభ్ సహా మరో ఇద్దరు మరణించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 1వ తేదీన హిమాచల్ ప్రదేశ్లోని కాంగ్రా జిల్లాలో గల గగల్ ఎయిర్ పోర్ట్ సమీపంలో ఈ దుర్ఘటన సంభవించింది. వారు ప్రయాణించిన కారు అదుపు తప్పి తొలుత స్కూటర్ను ఢీ కొట్టింది. అనంతరం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సురేష్ రైనా కజిన్ సౌరభ్, అతని స్నేహితులు శుభమ్, ఖాతుమ్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్ర వాళ్లు తుదిశ్వాస విడిచారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు కాంగ్రా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షాలిని అగ్నిహోత్రి తెలిపారు. ప్రమాదం సంభవించిన వెంటనే కారు డ్రైవర్ షేర్ సింగ్.. పరారయ్యాడు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీల ద్వారా అతని కదలికలను గుర్తించారు.

మండీకి పారిపోయినట్లు నిర్ధారించారు. అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా షేర్ సింగ్ను అరెస్ట్ చేసినట్లు షాలిని చెప్పారు. ఐపీసీలోని సెక్షన్ 279, 304 ఏ, మోటార్ వెహికల్ యాక్ట్లోని సెక్షన్ 187 కింద డ్రైవర్పై కేసులు నమోదు చేశారు.



# తెలుగోడి విధ్వంసం..

## 8 సిక్సర్లతో వీర విహారం

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో జరుగుతున్న మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ 202 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. ట్రావిస్ హెడ్(44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 58), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(42 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సులతో 76 నాటౌట్) హాఫ్ సెంచరీలతో చెలరేగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ 3 వికెట్లకు 201 పరుగులు చేసింది. హెన్రీచ్ క్లాసెన్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 42 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆవేశ్ ఖాన్ రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ ఓ వికెట్ పడగొట్టాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన సన్రైజర్స్ హైదరాబాద్ తమ ఇన్నింగ్స్ను చాలా నెమ్మదిగా మొదలుపెట్టింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో సన్రైజర్స్ బ్యాటర్లు ఆచితూచి ఆడారు. ఇక ఆవేశ్ ఖాన్ వేసిన నాలుగో ఓవర్లో అభిషేక్ శర్మ(12) క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్లోనే అన్మోల్ ప్రీత్ సింగ్(5)ను సందీప్ శర్మ పెవిలియన్ చేర్చాడు. దాంతో సన్రైజర్స్ హైదరాబాద్ పవర్ ప్లేలో 2 వికెట్లకు 37 పరుగులే చేసింది. ఈ సీజన్లో సన్రైజర్స్కు ఇదే లోయెస్ట్ పవర్ ప్లే స్కోర్. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో ట్రావిస్ హెడ్ ఆచితూచి ఆడాడు. యుజ్వేంద్ర చాహల్ వేసిన 9వ ఓవర్లో బ్యాట్కు పనిచెప్పిన ట్రావిస్ హెడ్.. వరుసగా 6, 6, 4 బాది 18 పరుగులు పిండుకున్నాడు.

నితీష్ రెడ్డి సైతం సిక్సర్లు బాదడంతో సన్రైజర్స్ స్కోర్ బోర్డు వేగంగా కదిలింది. ట్రెంట్ బౌల్ట్ వేసిన 12వ ఓవర్లో ఫోర్తో పాటు క్విక్ సింగిల్ తీసిన ట్రావిస్ హెడ్ 37 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

చాహల్ బౌలింగ్లో రెండు సిక్సు, రెండు బౌండరీలు బాదిన నితీష్ రెడ్డి 21 పరుగులు పిండుకున్నాడు. ఆవేశ్ ఖాన్ వేసిన 15వ ఓవర్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ ఓవర్ మూడో బంతికి ట్రావిస్ హెడ్.. అంపైర్ తప్పిదం కారణంగా ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఆవేశ్ ఖాన్ వేసిన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని ఆడే క్రమంలో ట్రావిస్ హెడ్ బ్యాలెన్స్ కోల్పోయాడు. బంతిని అందుకున్న సంజూ శాంసన్ వికెట్లను కొట్టాడు. సమీక్షలో థర్డ్ అంపైర్ నాటౌటిచ్చాడు.

కానీ రిప్లేలో బ్యాట్ క్రీజులో పెట్టినట్లు కనిపించలేదు. ఆ మరుసటి బంతికే ట్రావిస్ హెడ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. క్రీజులోకి హెన్రీచ్ క్లాసెన్ రాగా.. నితీశ్ కుమార్ రెడ్డి 30 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం నితీశ్ రెడ్డి దూకుడుగా ఆడగా.. హెన్రీచ్ క్లాసెన్ సైతం భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.

# అగ్రస్థానంలో టీమిండియా..!



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వార్షిక టీమ్ ర్యాంకింగ్స్లో టీమిండియా దుమ్మురేపింది. పరిమిత ఓవర్ల క్రికెట్లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్న టీమిండియా.. టెస్టుల్లో మాత్రం రెండో స్థానానికి పరిమితమైంది. నెల రోజుల క్రితం వరకు మూడు ఫార్మాట్లలో అగ్రస్థానంలో నిలిచిన టీమిండియా.. ఈ ఫీట్ సాధించిన జట్టుగా అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. తాజా ర్యాంకింగ్స్లో మాత్రం టీ20, వన్డేల్లో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. టెస్టుల్లో రెండో స్థానంలో కొనసాగుతోంది. టీ20ల్లో 264 రేటింగ్ పాయింట్స్తో భారత్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆస్ట్రేలియా(257) ఒక స్థానాన్ని మెరుగుపరుచుకొని రెండో స్థానంలో నిలవగా.. ఇంగ్లండ్(252), సౌతాఫ్రికా(250), న్యూజి లాండ్(250), వెస్టిండీస్(249) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ రెండు స్థానాలను కోల్పోయి ఏడో స్థానానికి పడిపోయింది. జూన్ 1 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది. ఈ మెగా టోర్నీ అనంతరం ర్యాంకింగ్స్లో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. ఐసీసీ వ్యక్తిగత టీ20 ర్యాంకింగ్స్లో సూర్యకుమార్ యాదవ్(861) తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా... ఫిల్ సాల్ట్(802), మహమ్మద్ రిజ్వాన్(784), బాబర్ ఆజామ్(763), ఎయిడెన్ మార్క్రమ్(755) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. వన్డే ఫార్మాట్లో భారత్ 122 రేటింగ్ పాయింట్స్తో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆస్ట్రేలియా(116), సౌతాఫ్రికా(112), పాకిస్థాన్(106), న్యూజిలాండ్(101) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. టెస్ట్ ఫార్మాట్లో 124 రేటింగ్ పాయింట్స్తో ఆస్ట్రేలియా టాప్లో ఉండగా.. భారత్(120), ఇంగ్లండ్, సౌతాఫ్రికా(103), న్యూజిలాండ్(93) తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



## ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై

# స్పందించిన రోహిత్ శర్మ

ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై ఆ జట్టు మాజీ సారథి రోహిత్ శర్మ స్పందించాడు. జీవితంలో అన్నీ అనుకున్నట్లు జరగవని తెలిపాడు. ఇదంతా జీవితంలో భాగమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ తమ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు అప్పగించింది. ఈ నిర్ణయంపై తీవ్ర దుమారం రేగింది. సొంత అభిమానులే ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఐదు టైటిళ్లు గెలిచిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఆన్లైన్ ట్రోలింగ్తో పాటు మ్యాచ్ల సందర్భంగా హార్దిక్ పాండ్యాను గేలి చేశారు. టీమ్ భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ స్పష్టత ఇచ్చినా.. ఈ విమర్శలు ఆగలేదు. కెప్టెన్సీ మార్పుపై రోహిత్ శర్మ సతీమణి రాధిక సజ్దేతో పాటు జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్లు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంబై ఇండియన్స్ రెండు గ్రూప్లుగా విడిపోయిందనే వార్తలు కూడా వచ్చాయి. మైదానంలో ఆటగాళ్ల చేష్టలు ఈ వార్తలకు బలం చేకూర్చాయి. రోహిత్ శర్మ మాత్రం ఈ నిర్ణయంపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయాడు. తాజాగా టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపిక నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అజిత్ అగార్కర్తో కలిసి పాల్గొన్న రోహిత్.. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై నోరు విప్పాడు. 'ఇదంతా జీవితంలో ఓ భాగం. మనం అనుకున్నవన్నీ జరగవు. కానీ ఈ ఐపీఎల్ సీజన్ నాకో మంచి అనుభవం. నేను గతంలో కూడా చాలా మంది కెప్టెన్ల సారథ్యంలో ఆడాను. ఇప్పుడు పాండ్యా సారథ్యంలో ఆడుతున్నాను. పరిస్థితులకు తగ్గట్లు నడుచుకోవడమే జీవితం. కెప్టెన్సీ ఉన్నా.. ఇతరుల సారథ్యంలో ఆడినా జట్టు కోసం చేయగలిగినంత చేస్తాను.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# మహిపాల్ లోమ్రార్ స్థానంలో మరో ప్లేయర్?

## గుజరాత్ టైటాన్స్తో తలపడే ఆర్సీబీ తుది జట్టు ఇదే



ఐపీఎల్ 2024 సీజన్లో 6 పరాజయాల తర్వాత వరుసగా రెండు విజయాలు నమోదు చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గుజరాత్ టైటాన్స్తో శనివారం జరగనున్న మ్యాచ్లో ఆర్సీబీ అమీతుమీ తేల్చుకోనుంది. గత మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్తోనే ఆడి విజయం సాధించిన ఆర్సీబీ.. ఈ సారి సొంతమైదానంలో పోటీ పడేందుకు సిద్ధమైంది. అహ్మదాబాద్ వేదికగా గత ఆదివారం జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. విల్ జాక్స్(41 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్సులతో 100 నాటౌట్), విరాట్ కోహ్లీ(44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 70 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో 201 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేధించింది. ఈ భారీ విజయం ఆర్సీబీ ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేసింది. ఇదే జోరులో గుజరాత్ టైటాన్స్ను రెండోసారి ఓడించాలనే పట్టుదలతో ఆర్సీబీ ఉంది. మానసిక ఒత్తిడితో జట్టుకు దూరంగా ఉన్న మ్యాక్స్వెల్ గత మ్యాచ్తోనే జట్టులోకి వచ్చాడు. అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాకున్నా బౌలింగ్లో సత్తా చాటాడు. బెంగళూరు వేదికగా జరిగే మ్యాచ్కు కూడా ఆర్సీబీ ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్నే కొనసాగించే అవకాశం ఉంది. అయితే చిన్నస్వామి పిచ్ కండిషన్స్కు తగ్గట్లు జట్టులో ఒకటి రెండు మార్పులు చేయవచ్చు. యువ ప్లేయర్ మహిపాల్ లోమ్రార్ స్థానంలో మరో ప్లేయర్ను తీసుకోవచ్చు. స్పిన్నర్లు కర్ణ్ శర్మ, స్వప్నిల్ సింగ్, విల్ జాక్స్, గ్లేన్ మ్యాక్స్వెల్లను కొనసాగించనున్నారు. కోహ్లీ, డుప్లెసిస్ ఓపెనింగ్ చేయనుండగా.. విల్ జాక్స్, రజత్ పటీదార్, కామెరూన్ గ్రీన్, మ్యాక్స్వెల్ మిడిలార్డర్లో ఆడనున్నారు. పేసర్లుగా యశ్ దయాల్, మహమ్మద్ సిరాజ్ ఆడనున్నారు. రజత్ పటీదార్, స్వప్నిల్ సింగ్లను ఇంపాక్ట్ ప్లేయర్లుగా వాడుకోనున్నారు. ముందుగా బ్యాటింగ్ చేస్తే రజత్ పటీదార్.. సెకండ్ బ్యాటింగ్ చేస్తే స్వప్నిల్ సింగ్ తుది జట్టులో ఉండనున్నారు. ఆర్సీబీ తుది జట్టు(అంచనా): విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, విల్ జాక్స్, రజత్ పటీదార్, గ్లేన్ మ్యాక్స్వెల్, కామెరూన్ గ్రీన్, దినేశ్ కార్తీక్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, స్వప్నిల్ సింగ్, యశ్ దయాల్, మహమ్మద్ సిరాజ్

# ఆఖరి బంతికి వికెట్

## ఓడిపోయే మ్యాచ్లో గెలిచిన సన్రైజర్స్ హైదరాబాద్



ఐపీఎల్ 2024 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ మరో సంచలన విజయాన్నందుకుంది. రాజస్థాన్ రాయల్స్తో ఉప్పల్ వేదికగా ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. సన్రైజర్స్ హైదరాబాద్ వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ సంచలన బౌలింగ్తో అద్భుత విజయాన్నందుకుంది. భువీ ఆఖరి బంతికి వికెట్ తీసి సన్రైజర్స్ ఓటమిని తప్పించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ 3 వికెట్లకు 201 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 58), నితీష్ కుమార్ రెడ్డి(42 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సులతో 76 నాటౌట్) హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. హెన్రీచ్ క్లాసెన్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 42 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆవేశ్ ఖాన్ రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 200 పరుగులే చేసి ఓటమిపాలైంది. యశస్వి జైస్వాల్(40 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 67), రియాన్ పరాగ్(49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులతో 77) హాఫ్ సెంచరీలతో రాణించారు. సన్రైజర్స్ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, నటరాజన్ రెండేసి వికెట్లు తీసారు.

202 పరుగుల భారీ లక్ష్య ఛేధనకు దిగిన రాజస్థాన్ రాయల్స్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. భువనేశ్వర్ కుమార్ వేసిన తొలి ఓవర్లోనే జోస్ బట్లర్(0), సంజూ శాంసన్(0) డకౌట్గా వెనుదిరిగారు. బట్లర్ క్యాచ్ ఔటవ్వగా.. సంజూ శాంసన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో రాజస్థాన్ రాయల్స్ ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్తో కలిసి యశస్వి జైస్వాల్ చెలరేగాడు. తర్వాతి ఐదు బంతుల్లో కమిన్స్ 7 పరుగులు ఇవ్వడంతో చివరి ఓవర్లో రాజస్థాన్ విజయానికి 13 పరుగులు అవసరమయ్యాయి. భువనేశ్వర్ కుమార్ వేసిన ఆఖరి ఓవర్లో రోవ్మన్ పోవెల్ ఓ బౌండరీతో పాటు క్విక్ డబుల్స్ తీయడంతో.. ఆఖరి బంతికి 2 పరుగులు అవసరమయ్యాయి. అయితే చివరి బంతికి భువనేశ్వర్ కుమార్ పోవెల్ను ఔట్ చేసి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



## కోహ్లీ, డివిలియర్స్ కాదు..

# రోహిత్ శర్మ వల్లే నిద్రలేని రాత్రులు గడిపా

ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ స్టార్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వల్ల నిద్రలేని రాతలు గడిపానని కోల్కతా నైట్రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. ముంబై ఇండియన్స్తో మ్యాచ్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్తో మాట్లాడిన గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సందర్భంగా ఐపీఎల్ కెప్టెన్గా తనను భయపెట్టిన బ్యాటర్ గురించి వెల్లడించాడు. 'క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ కాదు. ఐపీఎల్లో కెప్టెన్గా ఉన్నప్పుడు నన్ను భయపెట్టిన ఒకే ఒక్క బ్యాటర్ రోహిత్ శర్మ. అతను బరిలో ఉన్నాడంటే నేను ప్లాన్-ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీ కూడా సిద్ధం చేసుకునేవాడిని. ఎందుకంటే రోహిత్ శర్మను ఆపడం అంత సులువైన పనికాదు. అందుకే అతడి కోసం ప్రత్యేకమైన ప్రణాళికలను సిద్ధం చేసుకునేవాడిని.

ఒక్కోసారి రాతళ్లు నిద్రపోకుండా వ్యూహాలు రచించిన ఘటనలు కూడా ఉన్నాయి.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్ సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో వైరల్గా మారింది. భారత్ తరపున రెండు ప్రపంచకప్లు గెలిచిన గౌతమ్ గంభీర్.. ఐపీఎల్లోనూ సక్సెస్ఫుల్ కెప్టెన్గా గుర్తింపు పొందాడు. కోల్కతా నైట్రైడర్స్ జట్టుకు సుదీర్ఘ కాలం ఆడిన గంభీర్.. 2012, 2014 సీజన్లలో సారథిగా టైటిళ్లు అందించాడు. కెరీర్ చివరి దశలో ఢిల్లీ క్యాపిటల్స్కు మారిన గంభీర్.. ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో వీడ్కోలు పలికాడు. అనంతరం రాజకీయాల్లోకి వెళ్లిన అతను.. బీజేపీ ఎంపీగా గెలుపొందాడు.

2022 సీజన్తో మళ్లీ ఐపీఎల్లోకి ఎంట్రీ ఇచ్చిన గంభీర్.. గతేడాది వరకు లక్నోసూపర్ జెయింట్స్ మెంటార్గా వ్యవహరించాడు. ఈ సీజన్కు ముందు మళ్లీ కేకేఆర్ గూటికి చేరిన అతను.. సక్సెస్ఫుల్గా టీమ్ను నడిపిస్తున్నాడు. ఈ సీజన్లో ఇప్పటి వరకు 9 మ్యాచ్లు ఆడిన కేకేఆర్ 6 విజయాలతో పాయింట్స్ టేబుల్లో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ముంబై ఇండియన్స్ 10 మ్యాచ్లో ఏడింటిలో ఓడి 9వ స్థానంలో నిలిచింది. మరికాసేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్లో ముంబై ఇండియన్స్, కోల్కతా నైట్రైడర్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ మ్యాచ్లో ఓడితే ముంబై అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటుంది.

# ఎక్స్ట్రా స్పిన్ ఆప్షన్ కోసమే రింకూ సింగ్ను పక్కనపెట్టాల్సి వచ్చింది

ఎక్స్ట్రా స్పిన్ ఆప్షన్ కోసమే విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్ను భారత ప్రపంచకప్ ప్రధాన జట్టులోకి తీసుకోలేదని బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ఇద్దరు మణికట్టు స్పిన్నర్లు కావాలనడంతో రింకూ సింగ్ను రిజర్వ్ ప్లేయర్గా ఎంపిక చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశాడు. జూన్ 1 నుంచి 29 వరకు అగ్రరాజ్యం అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది. ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే ఆయా జట్లను క్రికెట్ బోర్డులు ప్రకటించాయి. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ మంగళవారం(ఏప్రిల్ 30) ప్రకటించింది. ప్రపంచకప్ జట్టులో ఉంటాడనుకున్న టీమిండియా నయా ఫినిషర్ రింకూ సింగ్కు సెలెక్టర్లు మొండి చెయ్యి చూపించారు. రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. రింకూ సింగ్ను ఎంపిక చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. భారీ మాజీ క్రికెటర్లు సెలెక్టర్ల తీరును తప్పుబట్టారు. ఈ టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపికకు సంబంధించి భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జట్టు ఎంపికపై ఉన్న సందేహాలన్నింటికి సమాధానమిచ్చారు. రింకూ సింగ్ను ఎంపిక చేయకపోవడానికి గల కారణాలను కూడా వివరించారు. అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. ఎక్స్ట్రా స్పిన్ ఆప్షన్ కోసమే రింకూ సింగ్ను పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'రింకూ సింగ్ను ఎంపిక చేయకపోవడం కఠినమైన నిర్ణయం. ఇందులో రింకూ సింగ్ తప్పిదం ఏ మాత్రం లేదు. రోహిత్ శర్మ ఎక్స్ట్రా స్పిన్ ఆప్షన్ కావాలన్నాడు. ఇద్దరు మణికట్టు బౌలర్లతో పాటు మరో స్పిన్నర్ను తీసుకోవాలని చెప్పాడు. దాంతోనే రింకూ సింగ్ రిజ్వర్ ఆటగాళ్ల జాబితాలో ఉండాల్సి వచ్చింది.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మిడిలార్డర్ బలాన్ని పెంచాలనే శివమ్ దూబేను తీసుకున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ఐపీఎల్తో పాటు అంతకుముందు భారత్ తరఫున



అతను కనబర్చిన ప్రదర్శనను పరిగణలోకి తీసుకొని ఎంపిక చేశామని చెప్పాడు. అయితే తుది జట్టులో ఆడుతాడనే గ్యారంటీ లేదని, అక్కడి పిచ్ కండిషన్స్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపాడు. జట్టులో నలుగురు స్పిన్నర్లు ఉండాలనుకున్నానని, ఇప్పుడు అందుకు గల కారణాన్ని చెప్పలేనని రోహిత్ స్పష్టం చేశాడు. నలుగురు స్పిన్నర్ల వెనుక ఉన్న వ్యూహాన్ని అమెరికాలోనే చెబుతానని సమాధానమిచ్చాడు. ఇక విరాట్ కోహ్లీ స్ట్రైక్రేట్కు సంబంధించి తమ మధ్య ఎలాంటి చర్చ జరగలేదని, అతను అద్భుతంగా ఆడుతున్నాడని, అతిగా ఆలోచించాల్సిన అవసరం లేదని అగార్కర్ అన్నాడు.

భారత టీ20 ప్రపంచకప్ జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్.

# 103 సంవత్సరాల అభిమానికి ధోనీ గిఫ్ట్




ఇండియన్ క్రికెట్ హిస్టరీలో మోస్ట్ పాపులర్ ప్లేయర్లల్లో ఒకడు మహేంద్ర సింగ్ ధోనీ. అప్పుడెప్పుడో అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగినప్పటికీ అతని క్రేజ్ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు. పైగా అది రోజురోజుకూ పెరుగుతోంది. క్రికెట్కు గుడ్బై చెప్పిన తరువాత కూడా ఆరాధ్యుడిగా ఉన్న ఏకైక ప్లేయర్ ధోనీ ఒక్కడే అనడంలో సందేహాలు అక్కర్లేదు. ఐపీఎల్.. ధోనీకి కోట్లాదిమంది అభిమానులను సంపాదించి పెట్టింది. 2008 నుంచీ చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న ధోనీ అంటే తమిళియన్లు ఎంతగానో ఆరాధిస్తారు.. అభిమానిస్తారు. ఈ విషయంలో చిన్నా, పెద్దా అనే తేడాలేవీ ఉండట్లేదు. వయస్సులో ఎలాంటి భేదాలు చూపట్లేదు. దీనికి కారణాలు లేకపోలేదు. అంతర్జాతీయ క్రికెట్లోనే కాదు ఐపీఎల్లోనూ అదే స్థాయిలో ఆడుతుండటం ఒక ఎత్తయితే- తాను ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న చెన్నై సూపర్ కింగ్స్ను మోస్ట్ సక్సెస్ఫుల్గా నిలిపడం మరో ఎత్తు. అయిదు సార్లు ఈ జట్టును ఛాంపియన్గా నిలిపాడు ధోనీ. అందుకే- చిన్నపిల్లల నుంచి పండు ముదుసలి వరకూ అందరూ ధోనీని అభిమానించే వారే. దీనికి తాజా ఉదాహరణ.. ఈ ఘటన. 103 సంవత్సరాల వయస్సు ఉన్న రామదాస్ అనే వయోధిక వృాఎద్దుడు.. ధోనీకి వీరాభిమాని. తమిళనాడుకు చెందిన రామదాస్.. ఐపీఎల్ ఆరంభం నుంచీ ఆయన చెన్నై సూపర్ కింగ్స్ను ఎంతగా అభిమానిస్తారో.. అంతకంటే ఎక్కువ ధోనీని. ముందు నుంచీ సీఎస్కేకు సపోర్ట్గా ఉంటూ వస్తోన్న రామదాస్కు ఊహించని గిఫ్ట్ ఇచ్చాడు ధోనీ. తన సంతకంతో కూడిన షర్ట్ను ఆయనకు పంపించారు. థాంక్స్ తాత.. ఫర్ యువర్ సపోర్ట్.. అని రాసి సంతకం చేసిన షర్ట్ అది. దాన్ని అందుకుని చిన్నపిల్లాడిలా మురిసిపోయారు రామదాస్.

cinema@suryaa.com


# సూర్య సినిమా

## కన్నప్ప షూట్ పూర్తి చేసిన అక్షయ్ కుమార్



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం వంటి వారు నటిస్తున్నారు. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ కూడా షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా అక్షయ్ కుమార్ తన సీన్లకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ మేరకు అక్షయ్ కుమార్‌తో పని చేసిన ఎక్స్‌పీరియెన్స్ గురించి విష్ణు మంచు తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కు విశేష స్పందన లభించిన సంగతి తెలిసిందే. ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప మీద అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అనేక మంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది. అక్షయ్ కుమార్ కొద్ది రోజుల క్రితం కన్నప్ప షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. అక్షయ్ కుమార్ తన షూటింగ్‌ను ముగించుకున్నాడు. విష్ణు మంచు ఈ మేరకు వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. 'అక్షయ్‌కుమార్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఈ ప్రయాణం ఎంతో విలు వైంది. ఇంకా ఇలా ఎన్నో సార్లు కలవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. "కన్నప్ప" సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మల్చుతున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరా లుగా అందరికీ స్ఫూర్తినిస్తూ ఉంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు ఈ పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. త్వరలోనే పూర్తి చేసి ప్రమోషన్ కార్యక్రమాలను పెంచనున్నారు.

## కుబేర లో కింగ్ ఫస్ట్ లుక్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కథానాయకుడుగా.. నేషనల్ అవార్డు విన్నర్, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న సోషల్ డ్రామా 'కుబేర'. మైథలాజికల్ పాన్ ఇండియన్ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కింగ్ నాగా ర్జున ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రివీల్ చేశారు. స్టార్ స్పోర్ట్స్ వేదికగా ఐపిఎల్ 2024 ప్రసారం మధ్యలో విడుదల చేసిన నాగార్జున ఫస్ట్ లుక్, గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ గేమ్ సమయంలో కింగ్ నాగార్జున ఫస్ట్ లుక్‌ను టెలికాస్ట్ చేశారు. ఈ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వర్షం పడుతుం డగా గొడుగు పట్టుకుని కళ్లద్దాలు పెట్టుకుని మ్యాన్లీగా కనిపించారు కింగ్ అక్కినేని నాగా ర్జున. కుబేర నుండి మహాశివరాత్రి సంద ర్భంగా విడుదల చేసిన తమిళ స్టార్ హీరో ధనుష్ ఫస్ట్ లుక్‌కి దేశ వ్యాప్తంగా ప్రేక్షకుల నుండి థ్రిల్లింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, రష్మిక మందన్న, జిమ్ సర్భ్‌తో పాటు భారీ తారాగణం నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఏకకాలంలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నారు.

## జితేందర్ రెడ్డి ట్రైలర్ కు అనూహ్య స్పందన

ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి గారు నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి. 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లిమ్స్, టీజర్ సినిమా పైన అంచనాలను పెంచేసాయి.



కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకితభావం ఉన్న జితేందర్ రెడ్డి, సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్ లో లీడర్ గా ఎదిగి, ఆ తరవాత పోలీసు వ్యవస్థకే దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దోర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్ లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి. 1980'%ం% ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్టు ఉంది. మొత్తానికి కంటెంట్ మాత్రం ప్రోమిసింగ్ గా ఉంది, మే 10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు.

## పిచ్చిగా నచ్చావే రిలీజ్

"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. ఆనంద్ దేవరకొండ



తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ నెల 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రేపు మధ్యాహ్నం 12.06 నిమిషాలకు "గం..గం..గణేశా" సెకండ్ సింగిల్ 'పిచ్చిగా నచ్చాశావే' ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ మధ్య రొమాంటిక్ లవ్ సాంగ్ గా ఈ పాట రూపొందించారు. ఈ సమ్మర్ లో టాలీవుడ్ నుంచి వస్తున్న ఇంట్రెస్టింగ్ మూవీగా "గం..గం..గణేశా" పై అంచనాలు ఏర్పడుతున్నాయి.

## దేవకీ నందన వాసుదేవ'ఫస్ట్ సింగిల్



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండవ చిత్రం 'దేవకి నందన వాసుదేవ' లో మాస్, యాక్షన్-ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిం చిన ఈ చిత్రం ఆధ్యాత్మిక అంశాలతో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తు న్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ఆర్ఐ సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత, మేకర్స్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఆదిత్య మ్యూజిక్ లేబుల్ ద్వారా ఈ పాట మార్కెట్ లోకి రిలీజ్ అయ్యింది. భీమ్స్ సిసిరోలియో ఫుట్ టాపింగ్ బీట్ లతో మ్యాజికల్ మెలోడీని అందించారు. సురేష్ గం గుల రాసిన ఈ పాట హీరోయిన్‌పై హీరోకి వున్న ప్రేమని చాలా అందంగా అద్భుతంగా చూపించింది. ఈశ్వర్ దాతు వాయిస్ ప్రత్యేకంగా నిలిచింది. లిరిక్స్ మరింత అద్భుతంగా అలపించారు. అశోక్ గల్లా ఆనం దంగా కనిపించారు. అతని డ్యాన్స్ కూల్‌గా ఉన్నాయి. లవ్ ట్రాక్ అందంగా ఉంది, పాటలో వారి కెమిస్ట్రీ ప్లజెంట్‌గా వుంది. రసూల్ ఎల్లోర్ తీసిన విజు వల్స్ చాలా రిఫ్రెష్‌గా ఉన్నాయి. ఏమయ్యిందే ఇన్స్టెంట్ హిట్.

## నా బాడీ సూపర్‌డీలక్స్ ఆషరెడ్డి యేవమ్

రోటిన్ పాత్రలకు భిన్నంగా కొత్త పాత్రల్లో నటించినప్పుడే కెరీర్‌లో కిక్ వుంటుంది. సరిగ్గా అలాంటి ఓ డిఫరెంట్ అండ్ బోల్డ్, హాట్ పాత్రలో త్వరలో యేవమ్ చిత్రంలో కనిపించబోతున్నారు ఆషు రెడ్డి. హారిక అనే ముఖ్యపాత్రలో ఆమె నటిస్తున్న చిత్రం యేవమ్.. ఈ చిత్రంలోని నా బాడీ సూపర్‌డీలక్స్ అంటూ ఆషురెడ్డి కిక్ ఇచ్చే పాత్రలో ఎందుకు కనిపించబోతున్నారు తెలియాలంటే యేవమ్ విడుదల వరకు ఆగాల్సిందే. చాందిని చైదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రకాష్ దంతులూరి దర్శకుడు. నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. శుక్రవారం ఆషు రెడ్డి పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు మేకర్స్ మహిళా సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది.

దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇటీవల విడుదల చేసిన చాందిని చౌదరి పోస్టర్‌లో వున్న 'ఆడపిల్లని అయితే ఏంటంటా? అనే రైటప్ అందర్ని ఆలోచింప జేసింది. ఇప్పుడు ఆషు రెడ్డి నా బాడీ సూపర్ డీలక్స్ అని ఎందుకు అంటుంది. ఇలా ప్రతి పాత్రకు ఒక మార్క్ వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్క్ష్మ ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహ రిస్తున్నారు.



## 'మే 10న భారీఎత్తున "సత్య"

ప్రతినాన్న కొడుక్కి ఏమిద్దామా అని ఆలోచించే సొసైటి మనది. అలాంటి సొసైటిలో నా వల్ల అమ్మానాన్నలు ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే కొడుకు కథతో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా 'సత్య'. హమరేశ్, ప్రార్ధనా సందీప్‌లు జంటగా నటించిన ఈ చిత్రానికి వాలీ మోహన్‌దాస్ దర్శకుడు. శివమ్ మీడియా బ్యానర్‌లో శివమల్లాల నిర్మాతగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని మే 10 విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలియచేసింది. థింక్ మ్యూజిక్‌ద్వారా ఇప్పటికే విడుదలైన ఈ చిత్రంలోని మొదటిపాటకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'సత్య' చిత్రానికి సెన్సార్ బోర్డ్ వారు 'యు' సర్టిఫికెట్‌ను అందచేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శివమల్లాల మాట్లాడుతూ%-%" సినిమాకు సంబంధించిన అన్నిపనులు శరవేగంగా జరిగాయి. మే 10న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీఎత్తున విడుదల చేయటానికి సన్నాహాలు పూర్తయ్యాయి" అన్నారు. దర్శకుడు వాలీ మాట్లాడుతూ " 'సత్య' సినిమా తెలుగులో పెద్ద విజయం సాధిస్తుందని నాకు ఎంతో మంచి పేరు తీసుకువస్తుందని నమ్మకంతో ఉన్నాను" అన్నారు.



## పతంగ్ అందర్ని మనసులకు హత్తుకుంటుంది



ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం టీజర్‌ను గురువారం ప్రసాద్ ఐమ్యాక్స్‌లో జరిగిన వేడుకలో గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంచలన దర్శకుడు ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తో పాన్ ఇండియా సినిమాను తెరకెక్కిస్తున్న బుచ్చిబాబు సానా టీజర్‌ను విడుదల చేశారు. మరో అతిథి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఈ సినిమా కాంటెస్ట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ కౌశిక్, ప్రీతి పగడాల, వంశీ పూజిత్ ప్రణీత్ పత్తిపాటి, ఆటా సందీప్ మాస్టర్, మాజీ ప్లార్లమెంట్ సిరిసిల్ల రాజయ్య, నటి శాన్వి, రవిప్రకాష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ కంటెంట్ చూస్తుంటే సినిమా షూర్ షాట్ హిట్ అనిపిస్తుంది. ఈ సినిమాకు ఆ యూత్‌ఫుల్ వైబ్ కనిపిస్తుంది. మరో హ్యాపీ డేస్‌లా ఘనవిజయం సాధిస్తుందన్న అనిపిస్తుంది. నాని నేను మా గురువు గారు సుకుమార్ దగ్గర పనిచేస్తున్నప్పుడు నాకు తెలుసు. మంచి టెక్నికల్ నాలెడ్జ్ వుంది. ఈ సినిమా మంచి విజయం సాధించి అందరికి మంచి పేరును తీసుకరావాలి అన్నారు. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ సినిమా టీజర్ నచ్చితే అందరికి సినిమా నచ్చినట్టే. ఒక తెలుగు కమర్షియల్ సినిమాలో వున్న ఎలిమెంట్స్ వున్నాయి. తప్పకుండ సినిమా నచ్చుతుంది. టీజర్ లో చెప్పినట్లుగా మ్యాచ్‌లో కలుద్దాం అన్నారు. నిర్మాత సంపత్ మక మాట్లాడుతూ ఈ సినిమా చాలా వ్యయ ప్రయాసాలతో జరిగింది. ఈ గాలిపటం దారం తెగకుండా చూసుకున్నాడు నాని. సినిమా బాగా రావడానికి టీమ్ అంతా కృషి చేశారు. టీజర్‌లో వున్నట్లు అందరూ మ్యాచ్ కోసం ఈసినిమా మళ్లీ మళ్లీ చూస్తారు.

## మే10న లక్ష్మీ కటాక్షం



మహతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ నుండి యు. శ్రీనివాసుల రెడ్డి, బి. నాగేశ్వర రెడ్డి, వహీద్ షేక్, కే. పురుషోత్తం రెడ్డి నిర్మించిన 'లక్ష్మీ కటాక్షం' డైలాగ్ పోస్టర్ ట్రైలర్ విడుదల అయ్యి ప్రేక్షకుల నుండి విశేష ఆదరణ పొందిన సంగతి అందరికీ తెలిసిందే. పొలిటికల్ సెటైరికల్ డ్రామాతో వచ్చిన ఈ 'లక్ష్మీ కటాక్షం' కాన్సెప్ట్ తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంది. ఓటర్లే వారి ఓటుకు ఒక రేటు ఫిక్స్ చేసుకుని నాయకులని ముప్పు తిప్పలు పెడుతూ డ్రామాతో పాటు, హాస్యం రెండు కలగలిపిన కథ 'లక్ష్మీ కటాక్షం'. ఒక పక్క రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నికల హోరు ఇంకో పక్క ఆ ఎన్నికలకే సెటైరికల్‌గా వస్తున్న 'లక్ష్మీ కటాక్షం' సర్టిఫికెటును తెచ్చుకొని మే 10న థియేటర్లలో రిలీజ్ కాబోతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO. 185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR: NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.